100 శాతం ఇథనాల్‌తో నడిచే కారు!

అక్టోబరులోనే మార్కెట్‌లో అందుబాటులోకి: గడ్కరీ



మెట్రో ఉదయం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 12 సంచిక :318 వెల: 3/-



ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | SIMULTANEOUSLY PUBLISHED FROM KURNOOL AP & TS, BENGALURU, MUMBAI, CHENNAI, KERALA, PATNA, KOLKATA & DELHI | www.metroudayam.com | పేజీలు 12

సీఈసీ చట్టాన్ని పునఃసమీక్షించాలి

- **ఈసీ నిర్ణయాలపై స్పష్టత ఇవ్వాలి: జగన్**
- **అప్పట్లో మద్దతిచ్చారుగా అంటూ టీఎంసీ ఎంపీ కౌంటర్**
- **కేంద్రానికి మద్దతు ఇవ్వరాదని సూచన**



అమరావతి, సెప్టెంబరు 26 కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టం-2023ను పునఃసమీక్షించాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. కేంద్రం 2023లో చేసిన ఈ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాలపై స్పష్టత ఇవ్వాలని శనివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని, ఓటు హక్కును వినియోగించుకునేలా వ్యవస్థలను పటిష్ఠం చేయాలని కోరారు. ఎన్నికల సంఘం కమిషనర్ల మధ్య విబేధాలు

➤ మిగతా 2వ పేజీలో..

సీఈసీపై పోరుకు ఇండియా కూటమి సిద్ధం..

30న కీలక సమావేశం




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం ఒత్తిడి పెంచేందుకు ఇండియా కూటమిలోని పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30వ తేదీన ఆ పార్టీల అగ్రనేతలు సమావేశం కానున్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ వేదికగా ఇండియా కూటమి నేతలు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి ఆయా పార్టీల అగ్రనేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక, ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, శివసేన యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, సీపీఎం జనరల్ సెక్రటరీ ఎంఏ బేబీ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది. ఈ సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోసం అనుసరించాల్సిన వ్యూహంపై వారంతా చర్చించనున్నారు. ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలపై స్వతంత్ర విచారణ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాతోపాటు అందుకోసం దేశవ్యాప్తంగా చేపట్టాల్సిన నిరసనలు, ఆందోళనలకు రోడ్డు మ్యాప్‌పై వారంతా చర్చించనున్నారు. మరికొద్ది నెలల్లో పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని కూటమిలోని నేతలు అడుగులు వేస్తున్నారు. ఇక ఈ భేటీపై ఇప్పటికే టీఎంసీ చీఫ్ మమతా బెనర్జీతోపాటు సీపీఎం జనరల్ సెక్రటరీ

➤ మిగతా 2వ పేజీలో..

బెజవాడలో మిషన్ కర్మయోగి

- **29, 30న దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్**
- **సదస్సును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**



అమరావతి, సెప్టెంబరు 26 ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్య నిర్మాణం, పరిపాలనా నైపుణ్యాల పెంపు లక్ష్యంగా మిషన్ కర్మయోగిపై దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్ జరగనుంది. ఈ నెల 29, 30 తేదీల్లో విజయవాడలోని బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో ఈ సదస్సును నిర్వహించనున్నారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరికి చెందిన అధికారులు, సంబంధిత భాగస్వాములు పాల్గొననున్నారు. 29న ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ కూడా హాజరుకానున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, మిషన్ కర్మయోగి ప్రతినిధులు కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. ఉన్నతి కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపు కోసం ఐగాట్, మిషన్ కర్మయోగి వేదిక వినియోగంపై ప్రదర్శన ఇస్తారు.

రాష్ట్రాల విధానాలపై ప్రజెంటేషన్లు

29న ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. 10.30కు చంద్రబాబు ప్రారంభోపన్యాసం చేయనున్నారు. అనంతరం వివిధ అంశాలపై సాంకేతిక సమావేశాలు జరుగుతాయి. 30న నిపుణుల సమావేశం, రాష్ట్రాల ప్రదర్శనలు, బృంద చర్చలతో వర్క్‌షాప్ ముగియనుంది. ప్రభుత్వ శిక్షణ సంస్థలు కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా గాక, ఆయా శాఖల పనితీరును మెరుగుపరిచే భాగస్వాములుగా ఎదగాలన్నది వర్క్‌షాప్ ప్రధాన సందేశం. దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకునేందుకు, ప్రజలకు సేవల నాణ్యతను పెంచే శిక్షణ పద్ధతులపై కలిసి పని చేసేందుకు విజయవాడ వేదిక కానుంది. పరిపాలనలో సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వివిధ రాష్ట్రాల మధ్య ఉత్తమ విధానాలను పరస్పరం మార్చుకునేందుకు ఈ సదస్సు కీలకం కానుంది.



భజన క్లబ్బింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 : సంఘ్ పరివార్ సిద్ధాంత కర్త దీన్‌దయాళ్ ఉపాధ్యాయ 110వ జయంతి సందర్భంగా.. ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఒక భజన క్లబ్బింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదురుగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పేరు మీద ఉన్న పార్కులో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో యువత పాల్గొన్నారు. హిందూ భక్తి గీతాలను చప్పట్లు కొడుతూ పాడే సంగీత కచేరీ కార్యక్రమం ఇది. ఈ కార్యక్రమంలో ముందు వరుసలో కూర్చున్న ప్రధాని శ్రీరాముడిపై పాడిన పాటకు అనుగుణంగా వాయిద్య పరికరం డఫ్లీతో తాళం వేశారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్న ఆయన భజన క్లబ్బింగ్ అద్భుతమని పేర్కొన్నారు.



ఈ ప్రశ్నలకు జవాబులేవి?

- **ఫారం-6లో మార్పులు, బెంగాల్ అప్పీళ్లు తదితర అంశాలపై స్పష్టత కరువు**
- **ఈసీ ప్రకటనలో చిక్కుముడులెన్నో..**

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 కేంద్ర ఎన్నికల సంఘం ముగ్గురు కమిషనర్లు సమావేశమై, అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగానే తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేసినా.. ఎన్నో చిక్కుముడులు అలాగే ఉండిపోయాయి. ముఖ్యంగా ఫారం-6లో మార్పులు, బెంగాల్ అప్పీళ్లు, ఓటర్ల డాటాబేస్ పై ఐటీ విభాగం పర్యవేక్షణ తదితర అంశాలపై ఈసీ నుంచి సరైన స్పష్టత రాలేదని అంటున్నారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో కీలకమైన 'సర్' ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో 4నెలలపాటు ముగ్గురు ఎన్నికల కమిషనర్లు ముఖాముఖి ఎందుకు సమావేశం కాలేదన్న ప్రశ్నకు సమాధానం రాలేదు. పశ్చిమబెంగాల్‌లో తొలగించిన ఓటర్లను తిరిగి జాబితాలో చేర్చాలని న్యాయస్థానాలు ఆదేశించిన తర్వాత.. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ ఎన్నికల కమిషన్ తరఫున 16.10 లక్షల అప్పీళ్లను దాఖలు చేయాలన్న నిర్ణయం ఎవరు తీసుకున్నారన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. ఆ అప్పీళ్ల అంశంపై ఎన్నికల కమిషర్లు జోషి, సంధూలకుగానీ, పశ్చిమ బెంగాల్

➤ మిగతా 2వ పేజీలో..



విద్యార్థులు రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యమివ్వాలి

- **రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్**
- **వీఐటీ ఏపీలో ఘనంగా 6వ స్నాతకోత్సవం**

తుళ్లూరు, సెప్టెంబరు 26 వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ 6వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. వీఐటీ విశ్వవిద్యాలయ ఫౌండర్-చాన్సలర్ డాక్టర్ జి.విశ్వనాథన్ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా

➤ మిగతా 2వ పేజీలో..

నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ మద్యం సేవించి 19 మంది మృతి

హైదరాబాద్, సెప్టెంబరు 26 నాగాలాండ్‌లో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద కల్తీ మద్యం సేవించిన తర్వాత 2 రోజుల వ్యవధిలో 19 మంది మృతి చెందారు. మృతుల్లో మొకోక్‌చుంగ్ జిల్లాకు చెందినవారు 8 మంది, తుయెన్సాంగ్ జిల్లావాసులు 11 మంది ఉన్నారు. ఈ విషాద ఘటనపై

➤ మిగతా 2వ పేజీలో..

తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి

- **ఫిల్టర్ చాంబర్లు, బెడ్స్‌లోకి కీటకాలు చేరకుండా జాగ్రత్తలు**
- **రక్షిత తాగు నీటి పథకాల నిర్వహణలో లోపాలు సహించం**
- **క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి: పవన్**
- **గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉన్నతాధికారులతో సమీక్ష**

అమరావతి, సెప్టెంబరు 26 గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని నిరంతరాయంగా అందించే సమగ్ర రక్షిత తాగునీటి పథకాల(సీపీడబ్ల్యూఎస్) నిర్వహణ, పర్యవేక్షణను పటిష్టపరచాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సీపీడబ్ల్యూఎస్ నిర్వహణపై శనివారం గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. సీపీడబ్ల్యూఎ?సపై ప్రత్యేక

➤ మిగతా 2వ పేజీలో..

సీఈసీపై పోరుకు ఇండియా కూటమి సిద్ధం..30న కీలక సమావేశం

ఎంఏ బేబీతో ఏంపీ రాహుల్ గాంధీ ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం.

భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ (ꟻ×=) ప్రక్రియ చేపట్టింది. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘంలోని ముగ్గురు కమిషనర్లలో ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌తో మిగిలిన ఇద్దరు కమిషనర్లు సుఖబీర్ సింగ్ సందు, వివేక్ జోషిలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు అంగ్ల మీడియాలో ఓ కథనం ఇటీవల ప్రచురితమైంది. ఇద్దరు కమిషనర్ల ప్రమేయం లేకుండా ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారంటూ ఆ కథనంలో పేర్కొంది.

ఈ కథనంపై దేశంలోని రాజకీయ పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చీఫ్ అభిజిత్ దిప్కే.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీమానా చేయాలని డిమాండ్ చేశారు. అందుకు గడువు కూడా విధించారు. సీఈసీ రాజీనామా చేయకుంటే.. దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని సీజేపీ చీఫ్ ఆల్టిమేటం జారీ చేశారు.మరో వైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు ఎస్ఐఆర్ కారణంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కోట్లాది ప్రజల ఓటు హక్కును.. ఓటర్లు జాబితా నుంచి తొలగించారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. అలాంటి వేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాపై ఇండియా కూటమిలోని పార్టీలన్ని సమావేశమయ్యేందుకు ముహూర్తం ఫిక్స్ చేశాయి.

సీఈసీ చట్టాన్ని పునఃసమీక్షించాలి

ఉన్నట్లుగా కథనాలు రావడం, ఓటర్ల జాబితాపై ఆరోపణలు వస్తున్న దృష్ట్యా సీఈసీ నియామక చట్టాన్ని తక్షణమే పునఃసమీక్షించాల్సి ఉందన్నారు. జగన్ చేసిన ట్వీట్‌కు టీఎంసీ ఎంపీ మహువా ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టాన్ని వ్యతిరేకిస్తున్న జగన్.. భవిష్యత్తులో కేంద్రానికి సపోర్టు చేయరాదని సూచించారు. అప్పట్లో ఈ చట్టానికి వైసీపీ ఎంపీలు మద్దతు తెలిపిన విషయాన్ని ఆమె గుర్తు చేస్తూ.. పరోక్షంగా తప్పును అంగీకరించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పట్లో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామక చట్టం-2023ను సమర్థించిన జగన్.. తాజాగా ఈ చట్టాన్ని వెనక్కు తీసుకోవాలంటూ పేర్కొనడంపై రాజకీయవర్గాల నుంచి ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

100 శాతం ఇథనాల్‌తో నడిచే కారు!

అక్టోబరులోనే మార్కెట్‌లో అందుబాటులోకి: గడ్కరీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: పూర్తిగా ఇథనాల్‌తో నడిచే కారును వచ్చే నెలలో ఆవిష్కరించనున్నట్లు కేంద్ర రవాణా మంత్రి గడ్కరీ చెప్పారు. పెట్రోల్ లీటరు రూ.25 ఉంటే ఎంత నిర్వహణ వ్యయమవుతుందో.. అంతే ఖర్చుతో ఈ కారు నడుస్తుందని చెప్పారు. అక్టోబరులో టయోటా కంపెనీకి చెందిన 'ఇన్నోవా ఫ్లెక్స్-ఫ్యూయల్' (100 శాతం ఇథనాల్‌తో నడిచే) కారు ఆవిష్కరణ కార్యక్రమానికి తాను హాజరుకానున్నట్లు ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ వెల్లడించారు. ఈ కారుకు చుక్క పెట్రోలు కూడా అవసరం లేదన్నారు. పైగా ఇది నడుస్తున్నప్పుడు ఏకంగా 60 శాతం విద్యుత్తును కూడా ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 19 దేశాల్లో ఇథనాల్ వినియోగిస్తున్నారని, మన దేశంలోనూ ఈ20 పెట్రోలుతో నడిచే వాహనాలకు సంబంధించి ఇప్పటిదాకా ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రశ్నలకు జవాబులేవి?

సీఈవోకు గానీ ఎందుకు సమాచారం ఇవ్వలేదన్న ప్రశ్నలనూ ఈసీ విస్మరించింది. ఫారం-6లో మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందని ఈసీ సమర్థించుకున్నా.. ఆ అంశంపై అంతర్గత నిర్ణయ ప్రక్రియ ఎలా జరిగిందో ఈసీ వివరించలేదు. ఓటర్ల జాబితాలో తొలగించిన వారి పేర్లను పునరుద్ధరించేందుకు, తమ నిర్ణయాలను రికార్డు చేసేందుకు పోర్టల్‌లో ఈఆర్‌వోలకు అవకాశం లేకపోవడంపైనా ఈసీ స్పందించలేదు. గోవాలో 97మంది ఓటర్ల గురించి వివరణ ఇవ్వలేదు. ఐటీ డీజీపై తమకు పర్యవేక్షణ లేకుండా చేయడంపై ఇద్దరు ఎన్నికల కమిషర్లు కేంద్ర కేబినెట్ సెక్రెటరీకి లేఖరాయడంపైనా ఈసీ దాటవేత ధోరణిని ప్రదర్శించింది. అది చిన్న పరిపాలనా సమస్యగా పేర్కొంది.

విద్యార్థులు రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యమివ్వాలి

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్, గౌరవ అతిథిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, అకడమిక్ అలయన్స్ గ్రూప్ హెడ్ డాక్టర్ కేఎం సుశీంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ, స్నాతకోత్సవం విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన పరివర్తన దశ అని తెలిపారు. విద్యార్థి విశ్వవిద్యాలయంలో పొందిన జ్ఞానం ఇకపై సమాజంలో తన ప్రయాణాన్ని ప్రారంభించే సందర్భమని పేర్కొన్నారు.

విద్యార్థులు తమ వృత్తి జీవితంలో నిరంతరం నేర్చుకోవాలని సూచించారు. డాక్టర్ సుశీంద్రన్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ అకాడమిక్ పరిజ్ఞానాన్ని పరిశ్రమ అవసరాలతో అనుసంధానించుకోవాలని తెలపారు. డాక్టర్ జి.విశ్వనాథన్ స్నాతకోత్సవంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ పి.అరుళ్‌మొళివర్మన్, వీఐటీ వైస్ ప్రెసిడెంట్ శంకర్ విశ్వనాథన్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కాదంబరి ఎస్.విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో 3,877 మంది డిగ్రీ పట్టాలను అందుకున్నారు. వీరిలో 86 మంది పీహెచ్‌డీ, 31 మంది బంగారు పతకాలు, 133 మంది ర్యాంకులు సాధించారు.

పర్యాటక రంగానికి కృత్రిమ మేధను జోడించాలి

'ప్రపంచ పర్యాటక దినోత్సవం'లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రూ.50 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం: మంత్రి జూపల్లి

హైదరాబాద్, సెప్టెంబరు 26 రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధ(ఏఐ)లను విస్తృతంగా వినియోగించుకోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా రాష్ట్ర పర్యాటక రంగాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. 'డిజిటల్ అజెండా-ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి కొత్త రూపు' అనే ఇతివృత్తంతో శిల్పారామంలో జరిగిన ప్రపంచ పర్యాటక దినోత్సవం-2026 కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన వెబ్‌సైట్‌ను, కాఫీ టేబుల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

నాగాలాండ్‌లో విషాదం.. కల్తీ మద్యం సేవించి 19 మంది మృతి

దర్యాప్తు చేపట్టేందుకు పోలీసులు సిట్‌ను ఏర్పాటు చేసింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. ఏఎస్పీ బుంగ్‌లాంగ్ చాంగ్ నేతృత్వంలో ఈ బృందం పనిచేయనుంది. అనుమానిత కల్తీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు సరఫరా చేశారు? దాని వెనుక అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నరు. ఫోరెన్సిక్ పరీక్షల నివేదిక అనంతరం మరణాలకు గల కారణాలపై స్పష్టత వచ్చే అవకాశముంది.ఈ ఘటనతో పోలీసులు ఆ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు 19 మందిని అరెస్ట్ చేసి, సుమారు 3 వేల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానిత కల్తీ మద్యం సరఫరా మార్గాన్ని అరికట్టే దిశగా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. కాగా..1990 నుంచి నాగాలాండ్‌లో మద్య నిషేధ చట్టం అమల్లో ఉంది. అయినప్పటికీ అక్రమ మద్యం సరఫరాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని, లేబుల్ లేని అనుమానాస్పద అక్రమ మద్యాన్ని సేవించొద్దని అధికారులు ప్రజలకు సూచించారు.


తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి

దృష్టి సారించాలని, ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 512 సీపీడబ్ల్యూఎస్ పథకాల ద్వారా 11,221 నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరుగుతోందని, సుమారు 1.65 కోట్ల మంది ప్రజలు ఈ పథకాలపై ఆధారపడుతున్నారన్నారు. అన్ని పథకాలపై గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య అధికారులు, జెడ్పీ సీఈవోలు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వేసవి నిల్వ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నిర్వహించడంతో పాటు వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, జంతువులు, కాలుష్య కారకాలు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీలు, విద్యుత్ సంబంధిత లోపాలు, మౌలిక సదుపాయాలు దెబ్బతినడం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తాగునీటి నాణ్యత పరిరక్షణలో ఫిల్టర్ బెడ్లు కీలకమన్నారు. ఫిల్టర్ హౌస్‌లను అత్యంత పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు.

కప్పలు, బల్లులు, ఎలుకలు, పాములు, కీటకాలు తదితరాలు ఫిల్టర్‌బెడ్లలోకి ప్రవేశించకుండా అన్ని ఓపెనింగ్‌లకు రక్షణ వలలు ఏర్పాటు చేయాలన్నారు. వెంటిలేటర్లు, ఓవర్‌ఫ్లో పైపులు, డ్రెయిన్ అవుట్‌లెట్లకు తుప్పుపట్టని మెష్ స్క్రీన్లు అమర్చాలన్నారు. ఫిల్టర్ హౌస్ పరిసరాలను నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని నిర్దేశించారు. పైకప్పులు, గోడలు, ప్లాట్‌ఫామ్‌లు, మెట్లు, గ్రేటింగ్‌లు, నిచ్చెనలు తదితరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలన్నారు.నీటి వనరులు, వాటి పరిసర ప్రాంతాలును పరిశుభ్రంగా, కాలుష్యరహితంగా ఉంచాలని, వేసవి నిల్వ ట్యాంకులను తగిన సామర్థ్యంతో నింపి నిర్వహించడంతో పాటు ట్యాంకుల కట్టలను బలోపేతం చేసి, జంతువులు, పశువులు, ఇతర కాలుష్య కారకాలు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు నీటి నాణ్యత పరీక్షలను క్రమం తప్పకుండా పర్యవేక్షించి, పరీక్షల ఫలితాలను వాటర్ క్వాలిటీ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రమాణాలు పాటించిన తర్వాత మాత్రమే చెల్లింపులను సిఫారసు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ కుటుంబానికి నమ్మకమైన తాగునీటి సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ

- దసరా నాటికి 2.18 లక్షల ఇళ్లు పూర్తి ..
- పేదలందరికీ ఇల్లు.. పూరి గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను మారుస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- జనగామలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



జనగామ, సెప్టెంబరు 26 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అనేది ఒక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పార్టీలకు, నియోజకవర్గాలకు అతీతంగా ఇది కొనసాగుతుందని, మొదటి, రెండో విడతలే కాకుండా మూడో విడత, నాలుగో విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ఇంటి స్థలం లేని నిరుపేదలకు స్థలాలను పంపిణీ చేసి ఇందిరమ్మ ఇంటిని కూడా మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, దాంట్లో భాగంగా ఈ దసరా నాటికి 2.18 లక్షల ఇళ్లను పూర్తి చేయనున్నామని పొంగులేటి శ్రీనివ?సరెడ్డి తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు. అక్కడితో ఆగిపోకుండా రెండో విడతలో నియోజకవర్గానికి 2000 చొప్పున ఇస్తున్నామన్నారు.

తెలంగాణను గుడిసెలు లేని రాష్ట్రంగా మార్చాలన్న తపనతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దీంట్లో భాగంగానే రెండో విడత కింద, గుడిసెల్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. వీరి ఖాతాల్లో రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు. మరోవైపు, అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసేందుకు రూ.2-3 లక్షల చొప్పున అందిస్తామని.. నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పున దీనిని అమలు చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోనూ ఆ ఎమ్మెల్యేలను విస్మరించకుండా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు.

గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో కొన్ని నియోజకవర్గాలకే ఇచ్చారని, తాము అలా చేయడం లేదన్నారు. పేదలకు మంచి జరగాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో తీసుకొచ్చిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను తాము తీసేయలేదని పొంగులేటి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరులో రూపాయి అవినీతి లేకుండా చూస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో బటన్ నొక్కితే నేరుగా ఆడబిడ్డల ఖాతాల్లో ఇళ్ల బిల్లులు పడుతున్నాయని తెలిపారు. ప్రతీ ఇంటికి కేంద్రప్రభుత్వం రూ.72 వేల చొప్పున ఇవ్వాల్సి ఉందని, కేంద్రం చుట్టూ తిరగగా తిరగగా ఇటీవలే 2 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

పెరుగుతున్న గోదావరి

- నేడు భద్రాచలం వద్ద 40 అడుగులకు చేరే అవకాశం..
- ప్రాణహిత, ఇంద్రావతి నుంచి వరద
- సమ్మక్క సాగర్ నుంచి 7.01 లక్షల కూసెక్కుల విడుదల
- వాజేడు మండలంలో మునిగిపోయిన అప్రోచ్ రోడ్డు
- పొంగిన రేకుమాకు వాగు.. 163 హైవేపై నిలిచిన వాహనాలు



భద్రాచలం/చర్ల/ఏటూరునాగారం రూరల్/కన్నాయిగూడెం/వాజేడు, సెప్టెంబరు 26గోదావరి ప్రవాహం తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఆదివారం 40 అడుగులకు చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు 20 అడుగులకు చేరుకున్న నీటిమట్టం శుక్రవారం అర్ధరాత్రికి 19.7 అడుగులకు తగ్గింది. నాలుగు గంటల పాటు నిలకడగా ఉండి మళ్లీ క్రమేపీ పెరుగుతూ వచ్చింది. శనివారం ఉదయం 5 గంటలకు 19.9 అడుగులు ఉండగా సాయంత్రం 6 గంటలకు 28.6 అడుగులకు చేరింది. ఆదివారం సాయంత్రానికి 40 అడుగులకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు.

భద్రాచలంలోని స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ములుగు జిల్లాలోనూ గోదావరి ఉధృతి పెరుగుతోంది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద నీటిమట్టం శనివారం సాయంత్రానికి 13.20 మీటర్లకు చేరింది. ఎగువన వర్షాలకు తోడు ప్రధాన ప్రాజెక్టుల గేట్లన్నీ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండటంతో మంగపేట మండలం కమలాపురం ఇన్‌టేక్ వెల్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజీ వద్ద కూడా క్రమేపీ పెరుగుతోంది.

మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు తోడు ఎగువన ఉన్న ప్రాణహిత, ఇంద్రావతి నదుల నుంచి వరద వచ్చి చేరుతోంది. 7.15 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా బ్యారేజీ మొత్తం 59 గేట్లకు 54 గేట్లు ఎత్తి 7.01 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. వాజేడు మండలం చీకుపల్లి-పెద్దగొల్లగూడెం మధ్య తాత్కాలిక అప్రోచ్ రోడ్డు నీటమునిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఛత్తీ?సగఢ్‌తో పాటు వాగు అవతల ఉన్న 25 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ-ఛత్తీ?సగఢ్ సరిహద్దులోని టేకులగూడెంవద్ద రేకుమాకు వాగు పొంగడంతో 163వ జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.

150 మంది కూలీలు సురక్షితం

భద్రాద్రి జిల్లా చర్ల మండలం మొగళ్లపల్లి శివారులోని గోదావరి పాయల మధ్య పొలాల్లో పనులకు వెళ్లి చిక్కుకుపోయిన సుమారు 150 మంది కూలీలను అధికారులు మరపడవల్లో ఒడ్డుకు చేర్చారు. శనివారం కూలీలు పనులకు వెళ్లగా గోదావరి ప్రవాహం ఆ ప్రాంతాలను చుట్టుముట్టింది. స్థానికుల సమాచారంతో చర్ల తహసీల్దార్ శ్రీనివాసులు, పోలీసులు కూలీలను మరపడవల్లో ఒడ్డుకు చేర్చారు.

నిండుకుండలా ఎల్లంపల్లి

- ఏ క్షణమైనా గేట్లు తెరిచే అవకాశం

మంచిర్యాల/పెద్దపల్లి, సెప్టెంబరు 26 శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో 3 రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిశాయి. దీంతో ఎగువ నుంచి 8407 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి చేరుతోంది. ప్రాజెక్టు సామర్థ్యం 20.175 టీఎంసీలు కాగా ప్రస్తుతం 19.980 టీఎంసీల నీరుంది. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ మెట్రోవాటర్ స్కీం కోసం 258 క్యూసెక్కులు విడుదల చేస్తుండగా, ఎన్టీపీసీ అవసరాలకు 121 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా నంది మేడారంలోని నంది పంప్ హౌస్‌లోకి 15,750 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు. అక్కడి నుంచి మిడ్ మానేరుకు తరలిస్తున్నారు. వరద కొనసాగుతుండటంతో ఏ క్షణమైనా గేట్లు ఎత్తి గోదావరిలోకి నీరు విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు.

ఎర్రవల్లి భూముల సర్వేపై ఉత్కంఠ

- అధికారుల నివేదికపైనే అందరి చూపు..
- 325 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిపై వీడని చిక్కుముడులు
- కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై ప్రాథమిక విచారణ
- సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతున్న ఫాంహౌస్ మ్యాప్
- కొండపోచమ్మసాగర్ కాలువ నుంచి ఫాంహౌస్‌లోకి పిల్ల కాలువ
- భారీ బావిలోకి నీటి మళ్లింపు

సంగారెడ్డి/గజ్వేల్/మర్కుక్, సెప్టెంబరు 26: మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్ పరిసరాల్లోని ఎర్రవల్లి గ్రామ భూముల సర్వేపై ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కదిలిన జిల్లా రెవెన్యూ, సర్వే విభాగం అధికారులు 9రోజుల పాటు సర్వే చేపట్టారు. సర్వే నంబర్ 325 సరిహద్దులను గుర్తించారు. రికార్డుల్లో నమోదై ఉన్న 244మంది రైతులకు నోటీసులు జారీ చేశారు. అనంతరం రైతు వారీగా భూసర్వే చేపట్టారు. మొత్తంగా ఇక్కడి భూములపై అధికారులకు స్పష్టత వచ్చినప్పటికీ నివేదిక అంశంలో స్పష్టత రావడం లేదు. నివేదికలో ఏయే అంశాలు ఉంటాయి, భూముల విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారని ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్ రైతులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా పాండురంగ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై ప్రాథమిక విచారణ!

ఎర్రవల్లిలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు ఉన్న భూములపై సైతం అధికారులు ప్రాథమిక విచారణ జరిపినట్టు సమాచారం. కేసీఆర్ కుటుంబానికి, బంధువులకు సంబంధించి ఎంత భూమి ఉందనే విషయంపై ఇప్పటికే నివేదిక సిద్ధం చేసినట్టు తెలిసింది. కానీ వివరాలేమీ అధికారికంగా వెల్లడించలేదు. అయితే కేసీఆర్ ఫాంహౌస్, చుట్టుపక్కల భూముల వివరాలతో ఒక శాటిలైట్ మ్యాప్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కేసీఆర్‌తోపాటు కేటీఆర్, ఆయన కుమారుడు హిమాన్షురావు, కేసీఆర్ సతీమణి శోభ, కేటీఆర్ సతీమణి శైలిమ, కేటీఆర్ కుమార్తె అలేఖ్య, మాజీ ఎంపీ జోగినపల్లి సంతో?షరావు, ఆయన తండ్రి జోగినపల్లి రవీందర్‌రావు, నమస్తే తెలంగాణ ఎండీ దామోదర్‌రావు, టీన్యూస్ పేరిట భూములు ఉన్నట్టుగా ఆ మ్యాప్‌లో మార్కింగ్స్ చేసి ఉన్నాయి. కానీ దానిపై స్పష్టత రాలేదు.

కొండపోచమ్మ కాలువ నుంచి ఫాంహౌస్‌లోకి పిల్ల కాలువ

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని కొండపోచమ్మసాగర్ నుంచి నిర్మించిన వరదరాజపూర్ కాల్వతో గంగాపూర్, యూస్?ఫఖాన్‌పల్లి మీదుగా ఎర్రవల్లికి సాగునీరు వచ్చేలా నిర్మాణం చేపట్టారు.

వరద పరిస్థితిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





- 135 పునరావాస కేంద్రాలు, 161 గ్రామాల్లో ప్రత్యేక బృందాలు సిద్ధం
- కూనవరం, వి.ఆర్.పురం మండలాల్లో కలెక్టర్ కే. దినేష్ కుమార్ క్షేత్రస్థాయి పరిశీలన

కూనవరం, వి.ఆర్. పురం మెట్రో ఉదయం బాబ గౌడు.
ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాల నేపథ్యంలో శబరి, గోదావరి నదుల వరద పరిస్థితిపై ప్రజలు రానున్న 24 నుంచి 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు పునరావాస కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.
శనివారం చింతూరు డివిజన్ పరిధిలోని కూనవరం, వి.ఆర్.పురం ప్రాంతాల్లో కలెక్టర్ కే. దినేష్ కుమార్, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్, ఐటీడీఏ పీవో శుభం నొక్వల్, ఓ ఎస్ డి జావలి ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నెలకొన్న వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించి, వరద ప్రభావం, రహదారులు, రాకపోకలు, ప్రజల భద్రత, పునరావాస ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురవడం, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలతో పాటు శబరి నది పరివాహక ప్రాంతంలో అధిక వర్షపాతం నమోదవడంతో శబరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చిందని కలెక్టర్ తెలిపారు. గతంలో 1986లో నమోదైన సుమారు 5.4 లక్షల క్యూసెక్కుల చారిత్రాత్మక వరదను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందుగానే అప్రమత్తమై చర్యలు చేపట్టిందన్నారు.
చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 43.5 అడుగులకు చేరిందని, ఇది సుమారు 3.5 నుంచి 4 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహానికి సమానమని తెలిపారు.
ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ అక్కడి వరద నీరు దిగువ ప్రాంతాలకు చేరడానికి కొంత సమయం పడుతుందని చెప్పారు.
వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో పోలీసు, రెవెన్యూ, ఐటీడీఏ, పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బంది గ్రామాల్లో పర్యటిస్తూ మైకుల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. చింతూరు డివిజన్‌లో సుమారు 135 పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, 161 గ్రామాల్లో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో 124 మంది గర్భిణీలను గుర్తించి, ప్రసవ సమయం సమీపించిన 10 మందికి పైగా గర్భిణీలను ముందుగానే ప్రసవ కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా వైద్య ఆరోగ్య శాఖ బృందాలను కూడా అప్రమత్తం చేసినట్లు తెలిపారు.
రానున్న 24 నుంచి 48 గంటలు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సాయంత్రం నుంచి గోదావరి నీటిమట్టం కూడా పెరిగే అవకాశం ఉన్నందున మొదటి, రెండో ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి ప్రవాహం పెరిగినప్పుడు శబరి వరద నీరు దిగువకు వెళ్లే వేగం తగ్గి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన గ్రామాల్లోని ప్రజలకు నిత్యావసర సరుకుల కొరత లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని బియ్యం, కందిపప్పు, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, వంటనూనె తదితర నిత్యావసర సరుకులను బాధిత ప్రజలకు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.
క్షేత్రస్థాయి పర్యటనలో వరద పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల తరలింపు, పునరావాసం, ఆహారం, తాగునీరు, వైద్య సేవలు వంటి అంశాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు నివారించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గోకవరం ప్రెస్ క్లబ్ నూతన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అందిందిన జ్యోతుల నెహ్రూ





- నైపుణ్యంతో విలేకరులు ముందుకు సాగాలన్న ఎమ్మెల్యే నెహ్రూ

కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 26:
మెట్రో ఉదయం ప్రతి నిధి
సభ్యులందరూ స్నేహపూర్వకమైన వాతావరణంలో ముందుకు సాగాలని గోకవరం ప్రెస్ క్లబ్ సభ్యులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. గోకవరం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పడిన నేపథ్యంలో శనివారం నాడు ది. గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంగరపు రాజు, ప్రధాన కార్యదర్శి కర్రి శివరామకృష్ణ అధ్యక్షతన సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాదపూర్వకంగా జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గానికి ఆయన శుభాకాంక్షలు అందించారు. గోకవరం మండల పెద్దలతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పలు సూచనలను ఎమ్మెల్యేకే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో ప్రతి ఒక్కరు రాణించాలని, నియోజవర్గ స్థాయిలో ఉన్న రిపోర్టర్లు జిల్లా స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నాయకులు, పెద్దలు మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు అభ్యర్థుల మేరకు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపి కార్యదర్శి కన్నబాబు, జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్,టీడీపీ రాష్ట్ర నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు,మాజీ సొసైటీ చైర్మన్ దాసరి తమ్మన్న దొర, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జనపరెడ్డి బాబు,మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు, తంటికొండ దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర, మండల టీడీపీ నాయకులు దాసరి సీతారామకృష్ణ, మండిగ గంగాధర్,నాగం వెంకటపతి, బొట్టా రామకృష్ణ,చింతల నాగు తదితరులు పాల్గొన్నారు.

తల్లి-శిశు ఆరోగ్యమే లక్ష్యం...

- అంగన్‌వాడీ ఉత్సవంలో పోషణపై అవగాహన

చందర్లపాడు, సెప్టెంబర్ 26 మెట్రో ఉదయం :
చందర్లపాడు మండలంలోని చందర్లపాడు గ్రామంలో 9వ జాతీయ పోషణ మాసంలో భాగంగా ఈసీసీఈ (జుజజజు) కార్యక్రమం, అంగన్‌వాడీ ఉత్సవం నిర్వహించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు నందిగామ సీడీపీఓ లక్ష్మీ భార్గవి ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ శ్రీలత ఆధ్వర్యంలో గ్రామంలోని 1, 2, 3, 4, 5 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతల సంరక్షణ, శిశు సంరక్షణ, పోషకాహారం, పరిశుభ్రత, తల్లి--శిశు ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యాబోధన, టీకాలు, పిల్లల ఎత్తు--బరువుల పరిశీలన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు



పోషకాహారం, పరిశుభ్రత, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, టీకాలు ఎంతో ముఖ్యమని అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని లబ్ధిదారులు, చిన్నారులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

బొద్దనపల్లిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం

- 151 మందికి ఉచిత వైద్య పరీక్షలు.. మందుల పంపిణీ..



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 26,(ఉదయం ప్రతినిధి):ఈదర ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బొద్దనపల్లి గ్రామం హెల్త్ సెంటర్‌లో శనివారం సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ నక్కనబోయిన వేణు, హరిబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు అసంక్రమిత వ్యాధులు, రక్తపోటు, మధుమేహం తదితర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. డాక్టర్ సాయి సుధ మాట్లాడుతూ ప్రజలు అసంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉప్పు, చక్కెర, నూనెను పరిమితంగా తీసుకుంటూ సమతుల ఆహారం తీసుకోవాలని, ప్రతిరోజూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో 151 మంది ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు చేయించుకోగా, వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విఘ్నేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

- మేకా వెంకట ప్రతాప్ అప్పారావు..



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 26(ఉదయం ప్రతినిధి): ఆగిరిపల్లి సుందరయ్య నగర్‌లో బాల గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమను నూజివీడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందారు.వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా సుందరయ్య నగర్‌లో భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన గణనాథుని మండపానికి ఆయన రావడంతో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో విషాదం చికిత్స పొందుతూ ఆటో డ్రైవర్ మృతి

- ఐతవరం సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో
- మూడు రోజులుగా మృత్యువుతో పోరాటం
- కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి



కంచికచర్ల, సెప్టెంబర్ 26 మెట్రో ఉదయం ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ రౌ ఫ్ భాష (38) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మృతుడు బడే మియా కుమారుడు.ఈ నెల 23న ఐతవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రావ్ భాష తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వెంటనే విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మూడు రోజులుగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని అంత్యక్రియల నిమిత్తం గండేపల్లికి తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పాయకరావుపేట ఎక్సైజ్ స్టేషన్లో 7 మద్యం షాపులు ఖాళీ దరఖాస్తులకు ఆహ్వానం

- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జ.శ్రీనివాస్



పాయకరావుపేట సెప్టెంబర్26 (ఉదయం) :
స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో తాజాగా ఖాళీ ఏర్పడిన 7 మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ స్టేషన్ హౌస్ అధికారి (ఎస్‌హెచ్ఓ)
జ.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తాజాగా ఖాళీ పడిన మద్యం దుకాణాల వివరాల్లోకెళ్తే,పాయకరావుపేట మండలంలో- 1, నక్కపల్లి మండలంలో -2, ఎస్.రాయవరం మండలంలో-4 షాపులు ఖాళీగా ఉన్నట్లు ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు అక్టోబర్ 1వ తేదీలోగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు రుసుశీగా రూ.3 లక్షలు, ప్రాసెసింగ్ రుసుశీగా రూ.1,000 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.వీటికిఅక్టోబర్ 5న అనకాపల్లి గుండాల జంక్షన్‌లోని ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ నిర్వహించినా మీదట విజేతలకు మద్యం షాపులు కేటాయిస్తరని స్టేషన్ హౌస్ అధికారి (ఎస్‌హెచ్ఓ) శ్రీనివాస్ తెలిపారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం
27.09.2026

కన్నుల పండుగగా గరుడోత్సవం

•గోవింద నామస్మరణతో మారుమోగిన పల్లగిరి కొండ



నందిగామ సెప్టెంబర్ 26 మెట్రో ఉదయం:నందిగామ మండలం పల్లగిరి గట్టుపై కొలువై ఉన్న శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి గరుడోత్సవం శనివారం వైభవంగా జరిగింది. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అర్చకులు పరాశరం పవన్‌కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు ప్రత్యేక పుష్పాలంకరణలు, విశేష అర్చనలు జరిగాయి. వైఖానస సాంప్రదాయ పద్ధతిలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, సుదర్శన హోమం, పూర్ణాహుతి తదితర పూజ కార్యక్రమాలను వేదోక్తంగా నిర్వహించారు.నందిగామ పట్టణానికి చెందిన సముద్రాల సురేష్--లక్ష్మీకళ్యాణి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శ్రీవారి దేవేరుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించిన గరుడ వాహనంపై ఏర్పాటు చేశారు. గోవింద నామస్మరణల నడుమ గరుడ వాహనంపై స్వామివారి ఉత్సవం నిర్వహించడంతో పల్లగిరి కొండ భక్తి సంద్రంగా మారింది.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కొత్త హనుమేశ్వరరావు, సూరె రాంబాబు, దివ్వెల మురళి తదితరుల పర్యవేక్షణలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులకు స్వామివారి అన్నప్రసాద వితరణ జరిగింది. పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

నందిగామలో సెప్టెంబర్ 28న జాబ్ మేళా

•10 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు.. రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు వేతనాలు



నందిగామ సెప్టెంబర్ 26 మెట్రో ఉదయం : నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ూూూూణజ) ఆధ్వర్యంలో ఈ నెల 28న సోమవారం ఉదయం 9 గంటలకు నందిగామ గాంధీ సెంటర్‌లోని ూూచీ+ూ'ం బిల్డింగ్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అధికారి సి. మధుభూషణ్ రావు తెలిపారు.జాబ్ మేళాలో సుమారు 10 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల యువతీ యువకులు అర్హులని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుంచి రూ.35,000 వరకు వేతనంతో పాటు ఇతర సౌకర్యాలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు.తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ముందుగా ఖుఅజూబఅఖుఎ.ఖజూ.స్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు రెజ్యూమ్ లేదా బయోడేటాతో పాటు ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పాన్ కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను తీసుకురావాలని తెలిపారు.మరిన్ని వివరాలకు 8919951682, 9700025833, 7207208075 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.ఈ మేరకు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సీపాన శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి అధికారి సి. మధుభూషణ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

కష్టంలో ఉన్న కార్యకర్తలకు భరోసా తామరాడలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య విషయాలు,యోగక్షేమాలు అడిగిన జ్యోతుల నవీన్





కాకినాడ జిల్లా, కిర్లంపూడి, సెప్టెంబర్ 26: మెట్రో ఉదయం ప్రతినిధి
కిర్లంపూడి మండలం తామరాడ గ్రామంలో పలు కుటుంబాలను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరామర్శించారు.గ్రామంలో ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గంధం ఫకీర్, అదేవిధంగా గుండె సర్జరీ చేయించుకున్న గంధం విష్ణు భార్యను కలిసి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమైన తుంగపల్లి శివను, లారీ ప్రమాదంలో కాళ్లకు తీవ్ర గాయాలై చికిత్స తీసుకుని ఇంటి వద్ద కోలుకుంటున్న టీడీపీ సీనియర్ కార్యకర్త ఎలుగుబంటి శ్రీనును పరామర్శించి ధైర్యం చెప్పారు. వైద్యానికి ఏ సహాయం కావాలన్నా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఇటీవల భార్యను కోల్పోయిన అంకం గోవింద్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తామరాడ మాజీ సర్పంచ్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు అనుకూల శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి నీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గండేపల్లిలో పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా గండేపల్లి, సెప్టెంబర్ 26: మెట్రో ఉదయం ప్రతినిధి
గండేపల్లి మాజీ సర్పంచ్ లంజపల్లి రామకృష్ణ అనారోగ్య కారణంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆయనను ఇంటి వద్ద కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి ధైర్యం చెప్పారు.అనంతరం గండేపల్లి టీడీపీ నాయకులు బొల్లిన వేణుగోపాల్ తండ్రి, గండేపల్లి గ్రామ పంచాయతీ సీనియర్ వార్డు సభ్యులు బొల్లిన వెంకట్రావు ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లారు. వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేణుగోపాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టీడీపీ కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కన్నబాబు, జాస్తి వసంత్, బొల్లం రెడ్డి రామకృష్ణ, చాగంటి వీర వెంకట సత్యనారాయణ, కంటిపూడి రామారావు, సుంకవిల్లి రమేష్, చిటికెల కన్నబాబు, వెంపాటి సతీష్, ముంగర సూర్యారావు, చాగంటి కృష్ణమోహన్, ఆళ్ల సత్తిబాబు, పైల వెంకన్న, ముంగర విష్ణు, కంటిపూడి జమ్మి, గరికపాటి రమణ తదితరులు పాల్గొన్నారు.


11 వ రోజుకు చేరిన వీఆర్ఏ ల సమ్మె - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు వినతిపత్రం అందజేత
న్యాయమైన డిమాండ్లకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 26 : మెట్రో ఉదయం ప్రతినిధి
వీఆర్ఏ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా 11 వ రోజు కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల వీఆర్ఏ లు సమ్మెను కొనసాగిస్తున్నారు.శనివారంకాకినాడ జిల్లా వి ఆర్ ఎ ల సంఘం అధ్యక్షులు నిడమర్తి సురేష్ఇశ్రాయేలు ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం లో గల నాలుగు మండలాలు జగ్గంపేట, గోకవరం, గండేపల్లి, కిర్లంపూడి మాడలాల వి ఆర్ ఎ లు జగ్గంపేట ఎమ్మార్వో కార్యాలయం నుండి రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించుకుంటూ వచ్చి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జగ్గంపేట మండలం అధ్యక్షులు ఇస్సాకు, గోకవరం అధ్యక్షులు సుబ్బారావు, గండేపల్లి అధ్యక్షులు శ్రీనివాస్, కిర్లంపూడి నుండి ప్రతాప్, దేవి, లక్ష్మి మరియు నియోజకవర్గం లో ఉన్న వి ఆర్ ఎ లు అందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీఆర్ఏ లు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతం పెరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వస్తున్న 10 వేల 500 రూపాయల జీతంతో నిత్యావసర ధరలు పెరిగిన నేపథ్యంలో కుటుంబ పోషణ భారంగా మారిందని, అర్ధాకలితో పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. గత 10 రోజులుగా తహసిల్దార్ కార్యాలయాల వద్ద టెంట్లు వేసుకుని నిరసన తెలుపుతున్నామని పేర్కొన్నారు.
వారి ప్రధాన డిమాండ్లు:
1. వేతన సవరణ అమలు చేయాలి
2. నామినీ వీఆర్ఏ లను రెగ్యులర్ చేయాలి
3. అర్హత కలిగిన వీఆర్ఏ లకు పదోన్నతులు కల్పించాలి
దీనిపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ మీ న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇస్సాకు, కార్యదర్శి మౌళి, పెద్దాపురం డివిజన్ ఉపాధ్యక్షులు చిట్టిబాబు, మండల జాయింట్ కార్యదర్శి ప్రభావతి, ఉపాధ్యక్షులు అర్జునుడు, మండల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

నేడు పేట రాజుగారి బీడు న్యూ కాలనీలో భారీ అన్న సంతర్పణ

•మధ్యాహ్నం 12 నుంచి వరసిద్ధి వినాయక మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమం



పాయకరావుపేట సెప్టెంబర్ 26 (ఉదయం) :
ఇక్కడి రాజుగారి బీడులో గల న్యూ కాలనీలో గణపతి నవరాత్రుల్లో కొలువుదీరిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి మండపం వద్ద ఆదివారం (సెప్టెంబర్ 27) మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కాలనీలో నివసిస్తున్న భక్తులతో పాటు అద్దెకు ఉంటున్న కుటుంబాలు సహా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. భక్తులందరూ కార్యక్రమానికి హాజరుకావాలని,ఈ సమాచారాన్ని తమ పరిసర ప్రాంతాల వాసులకు తెలియజేయాలని శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు

రైతు సమస్యల పరిష్కారానికి కృషి
జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



ఆగిరిపల్లి, సెప్టెంబర్ 26 (ఉదయం ప్రతినిధి):
ఆగిరిపల్లి మండలం సగ్గూరులోని ఆమని చెరువు ఆయకట్టు రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆమని చెరువు నీటిని తమ ప్రాంతంలోని పొలాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్‌ను కోరారు. ఇతర ప్రాంతాల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని, తమ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. సమస్యను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సగ్గూరు రైతులు కలెక్టర్‌ను కోరారు.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన పరిష్కారం చూపిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బొల్లపల్లి వినూత్న, కృష్ణాజిల్లా ఇరిగేషన్ ఈఈ గునకరరావు, ఈఈ బాబు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి.రాజ్ కుమార్, తహసీల్దార్ పి.ఎన్.వి.ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఇరిగేషన్ అధికారులు, స్థానిక రైతు నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

రైతులకు పరిహారం ఇవ్వకుంటే స్టీల్ ప్లాంట్ పనులు నిలుపుదల చేస్తాం





- వైఎస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ హెచ్చరిక
- పరిహారం అందించాలని
- కోరుతూ వైసిపి నేత వీసం సారథంలో
- బాధిత రైతులు తహసిల్దార్ కు వినతి

నక్కపల్లి సెప్టెంబర్ 26 (ఉదయం) :
పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గశీ నక్కపల్లి మండలంలోని చందనాడ తదితర గ్రామాల్లో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ (ఏఎంఎన్) స్టీల్ ప్లాంట్,బల్క్ డ్రగ్ పార్క్ ల ఏర్పాటు కోసం భూములు ఇచ్చిన రైతుల్లో కొంత మందికి ఇవ్వాల్సిన పరిహారం ఇవ్వకుంటే రైతులు స్టీల్ ప్లాంట్ పనులు అడ్డుకుంటారనివైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిశీలకులు వీసం రామకృష్ణ అధికారులకు అల్టిమేటశీ ఇచ్చారు.పరిశ్రమలు ఏర్పాటుకుభూములిచ్చిన రైతులకుపరిహారం అందించాలని కోరుతూ ఈ మేరకు శనివారం ఆయన బాధితరైతలతో కలసి స్థానికతహసిల్దార్ చిన్ని కృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఆ తర్వాతవైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ పత్రికలవారితో మాట్లాడుతూస్టీల్ ప్లాంట్,బల్క్ డ్రగ్స్ పార్క్ ల ఏర్పాటు కోసం చందనాడ తదితర గ్రామాల్లో రైతుల నుంచి సేకరించిన సాగు భూములకుఆర్అండ్ఆర్ ప్యాకేజీ తో పాటు సాగు భూముల పరిహారం సహా ఆడపిల్లల ప్యాకేజీలు నేటికీ అందకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.చందనాడలోని ఒక సామాజిక వర్గానికి చెందిన రైతులకు సాగు భూముల పరిహారం కూడా పెండింగ్లో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరిశ్రమలకు సాగుభూములిచ్చిన రైతుల మనోవేదనను అర్థం చేసుకొనిప్రభుత్వం వెంటనే రైతులకు పరిహారం చెల్లించాలని వైసీపీ నేత వీసం రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యలపై బాధిత రైతులు పలుమార్లుఅధికారులకు విన్నవించినప్పటికీ పరిష్కరించకపోవడం శోచనీయమన్నారు.దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బాధిత రైతుల పరిహారశీ సహా ప్యాకేజీలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సమస్య పరిష్కారం కాకపోతే ఏఎంఎన్ స్టీల్ ప్లాంట్ వద్ద జరుగుతున్న పనులను అడ్డుకునేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ తీవ్రంగా హెచ్చరించారు. ఇందులో మండల వైసిపి అధ్యక్షులు గొర్ల గోవిందు సహా బాధిత రైతులు పాల్గొన్నారు.

పైథాన్ ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్ పై అవగాహన

ఎమ్మిగనూరు మెట్రో ఉదయం (సెప్టెంబర్ 26)
నియోజకవర్గ పరిధిలోని ఎర్రకోట సమీపాన ఉన్న సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ ఉ ఏఐఎమ్ఎల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం నిర్వహించిన నాలుగు రోజుల పైథాన్ ప్రోగ్రామింగ్ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుధాకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి 2002 పూర్వ విద్యార్థిని జె. దుర్గ శిక్షకురాలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రస్తుతం కృత్రిమ మేధస్సు (ఏఐ)మరియు కృత్రిమ మేధస్సు,యంత్ర అభ్యాసం (ఏఐఎమ్ఎల్) రంగాల్లో పైథాన్ ప్రోగ్రామింగ్‌కు ఎంతో ప్రాధాన్యత ఉందని,కృత్రిమ మేధస్సు ఆధారిత అనువర్తనాల అభివృద్ధిలో పైథాన్ కీలకంగా



ఉపయోగపడుతోందన్నారు.ఈ వర్క్‌షాప్ అవగాహనలో సుమారు 240మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని,విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు.ఈ వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు మరియు ధ్రువపత్రాలతో పాటుపేద విద్యార్థుల విద్యా అవసరాల కోసం రూ.10,000 విరాళంగా వెన్సీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు అందించారన్నారు.అనంతరం జే.దుర్గ మాట్లాడుతూ విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్‌పై ప్రాయోగిక మరియు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన శిక్షణను అందించడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డా.జికె.వెంకట నరసింహ రెడ్డి,డా.సివి.మధుసూదన్ రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మోహన్ బాబు యూనివర్సిటీలో ఘనంగా 'ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం






చంద్రగిరి సెప్టెంబర్ 26 ఉదయం న్యూస్
ఆధునిక ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల బాధ్యతలు నిరంతరం విస్తరిస్తున్నాయని, వారు కేవలం ఔషధాలను పంపిణీ చేసే వ్యక్తులు మాత్రమే కాదని, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, రోగుల సలహాదారులు, ప్రజారోగ్య పరిరక్షణలో కీలక భాగస్వాములు అని ఎంబీ స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ డీన్ డాక్టర్ ఎం. ఆర్. జయప్రకాష్ పేర్కొన్నారు. మోహన్ బాబు యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించిన 'ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం' వేడుకల్లో ఆయన కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు వృత్తిపరమైన నైతిక విలువలు పాటిస్తూ రోగుల భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేశారు. అలాగే సమాజంలో సూక్ష్మజీవ నిరోధకత పెరుగుతున్న నేపథ్యంలో, యాంటీబయాటిక్స్, ఔషధాల సురక్షిత వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విద్యార్థులు నాటకాలు, రంగోలి, సైటూన్స్, పోస్టర్లు మరియు రీల్ మేకింగ్ వంటి సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. ఫార్మసీ కౌన్సిల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్



వి. షణ్ముగం మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యానికి, డీన్, అధ్యాపకులు, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఇన్చార్జి వ్యవసాయ అధికారిగా కామినేని లక్ష్మీ దుర్గ

నిజాంపట్నం:- సెప్టెంబర్ 26, (ఉదయం ప్రతినిధి):
నిజాంపట్నం మండల వ్యవసాయ అధికారి గా నూతనంగా శ్రీమతి కామినేని లక్ష్మి దుర్గ ఇన్చార్జి భాద్యతలు శనివారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



గతంలో బాపట్ల పనిచేశానని ఇన్చార్జిగా నిజాంపట్నంకి వ్యవసాయ అధికారిగా బాధ్యతలు తీసుకున్నామని ఆమె తెలిపారు. మండలంలోని రైతులకు ఎరువులు సకాలంలో అందే విధంగా కృషి చేస్తామన్నారు.

ములగలంపల్లిలో ముల్లోకాలకు అధిపతి గణపతికి ఘనంగా వీడ్కోలు



జీలుగుమిల్లి, సెప్టెంబరు 26. (ఉదయం)
జీలుగుమిల్లి మండలంలోని ములగలంపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా 13 రోజులు అత్యంత భక్తి శ్రద్ధలతో విజ్ఞాలకు అధిపతి విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు, ములగలంపల్లి గ్రామస్తులు, గ్రామ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఘంటసాల గాంధీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. వినాయకుడిని అంతకుముందు, పాలవెల్లి, పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, 13 రోజులపాటు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా మండపం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. చివరి రోజు నిర్వహించిన వినాయకుడి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమంలో మేళతాళాలు, డీజే నృత్యాలు సందడి చేశాయి. ఏకరూప దుస్తులతో మహిళలు నిర్వహించిన కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 13 రోజులపాటు స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక అనుభూతిని పొందామని భక్తులు తెలిపారు.కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకులు ఘంటసాల గాంధీ, ఘంటసాల సత్యనారాయణ, పేరాబత్తుల రాము, పేరాబత్తుల నాగేశ్వరరావు, బి. సూరిబాబు, చిట్టిబొమ్మ శివయ్య, ఎగ్గేపల్లి రమేష్, పేరాబత్తుల లక్ష్మీనారాయణ, పారా బత్తుల సాయి, కొప్పుల సత్యనారాయణ , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైయస్సార్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

- అనారోగ్యంతో ఉన్న కార్యకర్తకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన వైఎస్ఆర్సిపి నిజాంపట్నం మండల కన్వీనర్ యార్లగడ్డ రాంబాబు



నిజాంపట్నం:- సెప్టెంబర్ 26, (ఉదయం ప్రతినిధి):
నిజాంపట్నం మండలంలోనిఅడవులదీవి గ్రామపంచాయతీ పరిధిలోని వీరంకివారిపాలెం గ్రామానికి చెందిన దాసరి రాంబాబు ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో గత కొంతకాలంగా గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా దాసరి రాంబాబును పరామర్శించి వారి యొక్క ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని రేపల్లె నియోజకవర్గం వైయస్సార్ సిపి సమన్వయకర్త పిట్ట వెంకట మోహన్ కృష్ణ నాయకత్వంలోరూ. 5,000 ఆర్థిక సహాయాన్ని దాసరి రాంబాబుకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కార్యకర్తకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు యార్లగడ్డ రమేష్, వీరంకి రమణ, కేసన వెంకటరామయ్య, యార్లగడ్డ గోపీచంద్, గుడిపల్లి మణి తదితరులు నాయకులు పాల్గొన్నారు.

చీరాల గోవర్ధన్ రెడ్డిని పరామర్శించి సానుభూతి తెలిపిన నర్ర సుబ్బయ్య



నిజాంపట్నం:- సెప్టెంబర్ 26, (ఉదయం ప్రతినిధి):
బాపట్ల మాజీ శాసనసభ్యుడు చీరాల గోవర్ధన్ రెడ్డి సతీమణి చీరాల వెంకటేశ్వరమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకుని నిజాంపట్నంమాజీ జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య శనివారం బాపట్లలోని చీరాల గోవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లిచీరాల వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆయన కోరారుఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సభ్యులు నర్ర సుబ్బయ్య మాట్లాడుతూ చీరాల గోవర్ధన్ రెడ్డి రాజకీయ ప్రబుద్ధుడు ప్రజలకు అయినా చేసిన సేవలు ఎప్పటికీ మరువలేరని ఆయన కొనియాడారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం
27.09.2026

రోజువారీ ఆహారంలో ఫైబర్ కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి ఎందుకంటే



ఆరోగ్యకరమైన ఆహారంలో ప్రొటీన్లు, విటమిన్లు ఎంత ముఖ్యమో ఫైబర్ కూడా అంతే అవసరం. జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించేందుకు ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే చాలామంది రోజువారీ ఆహారంలో తగినంత ఫైబర్‌ను తీసుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఒక్క సర్వింగ్‌లోనే దాదాపు 5 గ్రాముల ఫైబర్‌ను అందించే కొన్ని సులభమైన ఆహారాలను ఆహార నిపుణులు సూచిస్తున్నారు. సగం అవకాడో, ఒక యాపిల్, ఒక చిలగడదుంప, రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలు, రెండు టేబుల్‌స్పూన్ల పాప్‌కార్న్ గింజలు వంటి సులభమైన ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు తగినంత ఫైబర్ లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

యాపిల్‌ను తొక్కతోనే తినాలి..

అలాగే యాపిల్‌ను తొక్కతో తినడం వల్ల మరింత ఫైబర్ లభిస్తుంది. ఇందులో ఉండే పెక్టిన్ మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసే ప్రీబయోటిక్ పదార్థంగా ఉపయోగపడుతుంది. తొక్కలో కూడా ఫైబర్ ఉండడంతో దానిని తొలగించకుండా తినడం వల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే చిలగడదుంపను తొక్కతోనే ఉడికించడం లేదా కాల్చి తీసుకోవడం ద్వారా ఫైబర్ పొందవచ్చు. ఇది పేగుల ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉండే ఆహారాల్లో ఒకటిగా సూచిస్తారు.

అవిసె గింజలు..

అవిసె గింజలను కూడా రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల తగినంత ఫైబర్ ను పొందవచ్చు. రెండు టేబుల్‌స్పూన్ల అవిసె గింజలను స్వల్పంగా వేయించి, పొడిగా చేసుకుని తీసుకోవడం ద్వారా ప్రీబయోటిక్ ఫైబర్‌తోపాటు ఆరోగ్యకరమైన ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు లభిస్తాయి. మరోవైపు సగం అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులతోపాటు పోషకాలు అధికంగా ఉండే ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల సలాడ్లు లేదా ఇతర ఆహారాల్లో అవకాడోను చేర్చుకోవడం మంచిది.

పాప్‌కార్న్ కూడా..

ఫైబర్ తీసుకోవడం పెంచుకోవాలనుకునేవారికి పాప్‌కార్న్ కూడా ఒక సులభమైన ఎంపికగా సూచిస్తున్నారు. ఇది సంపూర్ణ ధాన్యానికి చెందిన ఆహారం కావడంతో, రెండు టేబుల్‌స్పూన్ల గింజలను గాలితో వేడి చేసి తయారు చేస్తే పెద్ద పరిమాణంలో, కడుపు నిండిన అనుభూతిని కలిగించే చిరుతిండి సిద్ధమవుతుంది. పేగుల్లోని మంచి బ్యాక్టీరియా ఫైబర్‌ను విచ్ఛిన్నం చేసే సమయంలో కొన్ని ఉపయోగకరమైన పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఇవి వాపును తగ్గించడంలో, రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఖరీదైన సప్లిమెంట్లపై ఆధారపడడానికి బదులుగా సహజమైన ఫైబర్ ఉన్న ఆహారాలను రోజువారీ మెనూలో చేర్చుకోవడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

మీ పిల్లలు ఫోన్లను చూస్తూ ఆహారం తింటున్నారా.. అయితే జాగ్రత్త.. వైద్యుల హెచ్చరిక



వీశీఎఅశ్రీవ ఽ్రష్ట్రశీఅవ । పిల్లలు భోజనం లేదా చిరుతిండి తినే సమయంలో టీవీ, మొబైల్ లేదా ట్యాబ్లెట్ వంటి వాటిని చూడడం ఇప్పుడు చాలా సాధారణంగా మారింది. అయితే ఇలా స్క్రీన్ చూస్తూ తినడం వల్ల పిల్లలు తాము ఎంత ఆహారం తీసుకుంటున్నారో, నిజంగా ఆకలిగా ఉందో లేదో గుర్తించలేకపోయే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. స్క్రీన్‌పై దృష్టి మళ్లడంతో ఆహారం రుచి, పరిమాణం, కడుపు నిండిన భావన వంటి సంకేతాలను పిల్లలు తక్కువగా గమనిస్తారు. అయితే స్క్రీన్ చూస్తే ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఎక్కువగా తింటారని చెప్పడానికి ఆధారాలు లేవు. పరిశోధనల్లో తక్షణంగా తీసుకునే కేలరీలపై ప్రభావం అన్ని సందర్భాల్లోనూ ఒకేలా కనిపించలేదు. అంటే స్క్రీన్ ప్రభావం పిల్లల ప్రవర్తన, ఆహారం అందుబాటులో ఉండడం, స్క్రీన్‌పై చూస్తున్న కంటెంట్ వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఎక్కువ ఆహారం తినే చాన్స్..

అయితే స్క్రీన్ చూస్తూ తినడం వల్ల ప్రభావం ఆ సమయంలో తీసుకునే ఆహారానికే పరిమితం కాదని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. భోజనం సమయంలో టీవీ చూడడం వల్ల తరువాతి భోజనంలో ఎక్కువ ఆహారం తీసుకునే అవకాశం ఉన్నట్లు 2025లో నిర్వహించిన ప్రయోగాత్మక అధ్యయనాల సమీక్షలో గుర్తించారు. స్క్రీన్‌పై దృష్టి కేంద్రీకరించడం వల్ల పిల్లలు తాము తిన్న ఆహారాన్ని సరిగ్గా గుర్తుంచుకోకపోవడం కూడా దీనికి ఒక కారణంగా ఉంటుందని భావిస్తున్నారు. దీనికి తోడు టీవీ కార్యక్రమాలు, వీడియోలు, ఆటల్లో కనిపించే ఆహార ప్రకటనలు, బ్రాండెడ్ ఆహార పదార్థాలు, రుచికరమైన తినుబండారాల దృశ్యాలు పిల్లల్లో ఆహారం పట్ల ఆసక్తిని పెంచే అవకాశం ఉంది. సమీక్షించిన 35 అధ్యయనాల్లో 27 అధ్యయనాలు ఆహార ప్రకటనలు లేదా ఆహారానికి సంబంధించిన సంకేతాలతో ఎక్కువ ఆహారం తీసుకోవడాన్ని గుర్తించాయి.

ఎంత పరిమాణంలో తింటున్నారు.

స్క్రీన్‌తో పాటు ఎలాంటి ఆహారం తింటున్నారు, ఎంత పరిమాణంలో అందిస్తున్నారు అనేదీ ముఖ్యమే. ఉదాహరణకు పిల్లలు అరగంట పాటు కార్టూన్ చూస్తూ పక్కనే పెట్టిన బిస్కెట్లు లేదా చిప్స్‌ను తింటూ ఉంటే, తినడం ఎప్పుడు ప్రారంభమై ఎప్పుడు ముగిసిందో వారికి స్పష్టంగా తెలియదు. ప్యాకెట్ నుంచి నేరుగా తినడం వల్ల పరిమాణంపై నియంత్రణ కూడా తగ్గుతుంది. అలాగే టీవీ ముందు కూర్చున్న ప్రతిసారీ చిప్స్, బిస్కెట్లు, తీపి పానీయాలు లేదా స్వీట్లు ఇస్తూ ఉంటే స్క్రీన్ చూడడం,

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి



- జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్
- రహదారి భద్రత పై
- పోలీసు,జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష
- గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బాగా తగ్గిన ప్రమాదాలు ప్రాణనష్టం
- సమీక్షలో స్పష్టీకరించిన పోలీసు అధికారులు
- గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపాలి

నక్కపల్లి,అనకాపల్లి, సెప్టెంబర్ 26 (ఉదయం): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా పోలీసు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఆమె
ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశశీ నిర్వహించారు.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రమాదాలు, ప్రాణనష్టం తగ్గినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అయితే ద్విచక్ర,త్రీ-వీలర్ల



వాహనాలుప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్నట్లు తెలిపారు.ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ప్రమాదాల అవకాశం ఎక్కువగా ఉన్నందున ఆయా సమయాల్లో వాహన తనిఖీలు,నిఘా పెంచినట్లు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,స్పీడ్ లేజర్లు,బాడీ వార్న్ కెమెరాల వినియోగంతో పాటు బ్లాక్ స్పాట్ల వద్ద పోలీసింగ్ పెంచినట్లు వెల్లడించారు.రోడ్లపై అనధికారిక పార్కింగ్,అనుమతి లేని కటింగ్స్, ఓపెనింగ్ లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగిన వెంటనే 24 గంటల్లో పోలీసు,ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖలతో కూడిన జాయింట్ ఆడిట్ బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించి కారణాలను గుర్తించాలని చెబుతూ వారం రోజుల్లో సరిదిద్దే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌సూచించారు. వాహనదారులు లేన్ డిసిప్లిన్,రోడ్డు భద్రతా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు

ఈ నెలలో 17 కేసులు: 14,028 కిలోల గంజాయి స్వాధీనం

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా నిరోధం, పిఐటి - ఎన్డిపిఎస్ చట్టాల అమలుపై కూడా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సమావేశంలో సమీక్షించారు.ఈ నెలలో 17 గంజాయి కేసులు నమోదు చేసి సుమారు 14,028 కిలోల గంజాయి, 18.92 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పునరావృత నేరాలకు పాల్పడుతున్న వారిపై పిఐటి - ఎన్డిపిఎస్ వంటిచట్టం కింద చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గంజాయి అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌తుహిన్ సిన్హాతో కలిసి ప్రధానమంత్రి రాహత్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు,అనకాపల్లి ఇన్‌చార్జి ఆర్డీఓ వై. శ్రీనివాసరావు, డీఎస్పీలు,పోలీసు అధికారులు,జిల్లా అధికారులు, జాతీయ రహదారుల అధికారులు సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక ప్రజావేదిక





- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక లో మాట్లాడుతున్న బాపట్ల జిల్లా అధికారి డ్వామా పిడి విజయలక్ష్మి.

నిజాంపట్నం:- సెప్టెంబర్ 26, (ఉదయం ప్రతినిధి): నిజాంపట్నం మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరము మరియు 2026 ఏప్రిల్ నుండి జూన్ వరకు జరిగిన 18 వ విడత సామాజిక తనిఖీ 11 9 2026 నుండి 25 9 2026 వరకు గ్రామాలలో తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం శనివారంనిజాంపట్నంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది . జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆర్థిక సంవత్సరము . ఇందుకుగాను 15 నెలలలో మొత్తం 1698 పనులు కూలీ రూపంలో 8,10,35,956 /-మెటీరియల్ రూపంలో 5,55,88,749 /-ఖర్చు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా డ్వా మ పిడి విజయలక్ష్మి, హెచ్ ఆర్ మేనేజర్ చంద్రశేఖర్, ఎస్ఆర్పి నాగరాజు, జె పి సి ఓ సతీష్, ఏపీవో చంద్ర, టి ఏ లు జాఫర్, మురళి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరించాలి

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు
- చక్కెర కర్మాగారాల ఆస్తుల అమ్మకం తక్షణం నిలుపుదల చేయాలి

ఎస్.రాయవరం,నక్కపల్లి సెప్టెంబర్ 26 (ఉదయం): రాష్ట్రంలో 8 సహకార చక్కెర కర్మాగారాలను తక్షణశీ ఆధునీకరించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు
ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని సుగర్ ఫ్యాక్టరీల
ఆస్తులను విక్రయించే చర్యలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
ఈ కర్మాగారాలు కేవలం ఆస్తులు మాత్రమే కావని, వాటిపై వేలాది మంది చెరకు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు.రైతుల అభిప్రాయం తీసుకోకుండా కర్మాగారాలను మూసివేసి,వాటి భూములు, భవనాలు, యంత్రాలను అమ్మడం అన్యాయ మన్నారు.కర్మాగారాల మూసివేతతో రైతులకు, కార్మికులకు రావాల్సిన బకాయిల సమస్యలు నేటికి కొనసాగుతున్న విషయాన్ని ఈ సందర్భంగా అప్పల రాజు గుర్తు చేశారు. రాష్ట్రంలోని వివిధ చక్కెర కర్మాగారాలకు చెందిన 1,954 మంది ఉద్యోగులకు రూ.66.57 కోట్ల బకాయిలు ఉన్నాయని చెబుతూ ఆయన అనకాపల్లి జిల్లా చోడవరం చక్కెర కర్మాగారానికి



2024--25 సీజన్‌కు సంబంధించి రైతులకు రూ.28.43 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. బకాయిలను పరిష్కరించడానికి కర్మాగారాల ఆస్తులను అమ్మడం కాకుండా,వాటిని తిరిగి నడిపించి రైతులకు ఆదాయం వచ్చేలా చూడాలని సూచించారు.గతంలోచెరకు పంట రైతులకు ప్రధాన జీవనాధారంగా ఉండేదని,వర్షాలు, ఎండలను తట్టుకుని నిలబడే చెరకు సాగుతో రైతులకు ఆదాయంతో పాటు వ్యవసాయ కూలీలకు సంవత్సరం పొడవునా ఉపాధి లభించేదని వివరించారు.చెరకు నాటడం నుంచి కోత, రవాణా,ఫ్యాక్టరీ ప్రాసెసింగ్ వరకు ప్రతి దశలో వేలాది కుటుంబాలకు పని ఉండేదన్నారు.కానీ నేడు వర్షాల అనిశ్చితి,కరువు పరిస్థితులు, సాగునీటి కొరత, పెరుగుతున్న సాగు ఖర్చులు సహా పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి సమస్యలతో రైతులు సతమతమవుతున్నారన్నారు. వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో కూలీల పరిస్థితి కూడా దుర్భరంగా మారిందని ఆందోళన చెందారు.ఇలాంటి సమయంలో చెరకు ఆధారిత పరిశ్రమలను మూసివేసి వాటి ఆస్తులను అమ్మడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరుస్తుందన్న ఆందోళనను ఆయన వ్యక్తం చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని మూసివేసిన చక్కెర కర్మాగారాల ఆస్తులను అమ్మకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కర్మాగారాలను ఆధునీకరించి తిరిగి ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంగా డిమాండ్ చేస్తుందన్నారు. రైతుల అభిప్రాయాలను తీసుకుని చెరకు సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం, బకాయిలను పరిష్కరించడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. కూలీలు,కార్మికులకు ఉపాధి కల్పించేలా పరిశ్రమలను పునరుద్ధరించడం అవసరమని అంటూ ఆయన
వేలాది కుటుంబాల జీవనాధారమైన కర్మాగారాల ఆస్తుల విలువ కంటే వాటి ద్వారా ప్రజలకు లభించే జీవనోపాధి విలువే చాలా ముఖ్యమన్నారు.ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి తక్షణం తెరిపించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం
27.09.2026

డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థి స్వాగతోత్సవం

- ఆరోహణలో ఆత్మవిశ్వాసం లక్ష్యసాధనకు దిశా నిర్దేశం.
- సెయింట్ ఆంథోనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు ఘన స్వాగతం.
- విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచే దశ ఉన్నత విద్య.
- డాక్టర్ ఈదర సలోమోన్ రెడ్డి.
- మీ జీవితం మీ చేతిలో ఉంటుంది సాధన సాధిస్తే ఎవరెస్ట్ అంత ఎదుగుతారు.
- సెయింట్ ఆంథోనీ విద్యాసంస్థ డైరెక్టర్ ఈదర విజయ్ కుమార్ రెడ్డి.



సంగారెడ్డి (జిల్లా ఉదయం ప్రతినిధి సెప్టెంబర్ 26)
సెయింట్ ఆంథోనీస్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు 'ఆరోహణ' శీర్షికతో 'Realise.. Raise.. Reach' అనే నినాదంతో ఘనంగా స్వాగత వేడుకలు నిర్వహించారు. వెల్‌కమ్ డ్యాన్స్‌తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కళాశాల చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్ ఈదర సాల్మన్ రెడ్డి గారు మాట్లాడుతూ.. జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే క్రమంలో ఎదురయ్యే అడ్డంకులను ధైర్యంగా అధిగమిస్తూ ముందుకు సాగాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, ప్రణాళికాబద్ధమైన కృషితో లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా వాటిని ఎదుర్కొని విజయం సాధించాలని సూచించారు. విద్యార్థినులు తమ భవిష్యత్తును బంగారు మయం చేసుకునేలా కష్టపడి చదవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ జవహర్ సర్ మాట్లాడుతూ.. విద్యార్థినులు కళాశాల జీవితాన్ని సద్వినియోగం చేసుకుని విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. అకాడమిక్ కౌన్సిలర్ డాక్టర్ కృష్ణకుమారి విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్య, క్రమశిక్షణ, నైపుణ్యాలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం క్లాస్ రిప్రజెంటేటివ్‌లకు సన్మానం తో పాటు బ్యాడ్జెస్ అందజేశారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు జ్ఞాపికలు, మొమెంటోలు అందజేశారు. అనంతరం నిర్వహించిన లిమిస్ ఫ్రెషర్స్ ఉమైమ మసీరా మరియు మిస్ కాన్ఫిడెంట్ హరిని ల ఎంపిక కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఎంపికైన విజేతలకు కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి గారు కిరీటాలు ధరింపజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినులు ప్రదర్శించిన అద్భుతమైన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినుల కేరింతలు, చప్పట్లతో కళాశాల ప్రాంగణం మారుమోగింది. ఉత్సాహం, ఉల్లాసం నడుమ 'ఆరోహణ' వేడుకలు అంబరాన్నంటేలా జరిగాయి. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందంతో పాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

కొత్తపల్లి డబుల్ రోడ్డుకు తక్షణ నిధులు మంజూరు చేయాలి

- సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనలో సమస్యను పరిష్కరించాలని
- బీజేవైఎం నేత పెద్దూరి పరశురాములు గౌడ్ డిమాండ్



రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 26(ఉదయం ప్రతినిధి) మహేష్ గౌడ్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం : ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు సిరిసిల్ల పర్యటనకు వస్తున్న సందర్భంగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి డబుల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి, పనులను ప్రారంభించాలని జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్దూరి పరశురాములు గౌడ్ డిమాండ్ చేశారు. కొత్తపల్లి గ్రామానికి ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి సిరిసిల్ల పర్యటనలో భాగంగా కొత్తపల్లి డబుల్ రోడ్డు సమస్యపై సానుకూలంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్దూరి పరశురాములు గౌడ్ విజ్ఞప్తి చేశారు. పెద్దూరి పరశురాములు గౌడ్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా

వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, ఉదయం:
వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గాజులరామారం చౌరస్తాలో శనివారం నిర్వహించిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. యువత చాకలి ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, రజక సంఘం నేతలు శివరాజ్, రాచకొండ బాలరాజు, యాదగిరి, సత్తయ్య, నరసింహ, రవి, రాచకొండ మురళి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం ప్రశ్నించే

ఏకైక పార్టీ బీఆర్ఎస్: కేపీ వివేకానంద్

- 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి మహాదేవపురం, మల్లారెడ్డినగర్, చెన్నకేశవనగర్ తొలగింపుపై కృతజ్ఞత సభ



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, ఉదయం:
ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధిగా, తనను సేవకుడిగా భావిస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం, మల్లారెడ్డినగర్, చెన్నకేశవనగర్ కాలనీలను 22ఏ నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించేందుకు బీఆర్ఎస్ పార్టీ చేసిన కృషితో ప్రభుత్వం స్పందించిందని పేర్కొంటూ స్థానిక నాయకులు శనివారం కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను బాధిత కాలనీల వాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. 24 గంటల విద్యుత్, తాగునీరు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ వంటి వసతులను కల్పించామని తెలిపారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు తనను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించారని, ఇందుకు కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. 22ఏ జాబితాలో ఉన్న కాలనీల సమస్య పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాడామని, చివరకు మహాదేవపురం, మల్లారెడ్డినగర్, చెన్నకేశవనగర్ కాలనీలను జాబితా నుంచి తొలగించడం ద్వారా ప్రజల సమస్య పరిష్కారమైందని చెప్పారు. భవిష్యత్తులోనూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్యే విమర్శలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కంటే ఫొటోలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రాజకీయ ఉనికి కోసం ప్రయత్నించే నాయకులను ప్రజలు తిరస్కరిస్తారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మహాదేవపురం కాలనీ వాసులు యాదవరావు, అడ్వకేట్ రవీందర్, ప్రభాకర్‌రెడ్డి, అఫ్సర్, సింహాచలం, రంగారావు, పాడి వెంకట్‌రెడ్డి, ప్రవీణ్, రాజ్, గణపతిరాయుడు, భాస్కర్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మల్లారెడ్డినగర్ వాసులు దయాకర్‌రెడ్డి, సికిందర్‌రావు, హనుమంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సుబ్బిరామిరెడ్డి, శ్యామ్, బ్రహ్మం, కొండలరావు, పాండురంగారావు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెన్నకేశవనగర్ వాసులు సారా శ్రీనివాస్‌గౌడ్, బైరెడ్డి రాజేందర్‌రెడ్డి, కార్తీక్, హరి, నాయుడు, తిరుమలేష్, రవికుమార్, లక్ష్మణరావు తదితరులతో పాటు స్థానిక బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌రామ్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్‌యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజ్, అడ్వకేట్ కమలాకర్, అంజన్‌గౌడ్, తెలంగాణ సాయి, నవాబ్ భాయ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు సహకరించాలి

- బాల్య వివాహాలు నిర్వహించే మత పెద్దలపై చట్టపరమైన చర్యలు.
- బాల్య వివాహ రహిత జిల్లాగా సంగారెడ్డి .. జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి.



సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి సెప్టెంబర్ 26:)
బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలు తమవంతు సహకారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారిణి లలిత కుమారి కోరారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, స్కోప్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో బాల్య వివాహంతో బతుకు ఆగం- బాల్య వివాహ నిషేధ చట్టం- 2006 అంశంపై శనివారం జిల్లాలోని పూజారులు, పాస్టర్లు, ముస్లిం మత పెద్దలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహాలు నిర్వహిస్తే సంబంధిత మత పెద్దలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వివాహాలు నిర్వహించే సమయంలో వధూవరుల పుట్టిన తేదీలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని మత పెద్దలకు సూచించారు. అన్ని మతాల మత పెద్దల సహకారంతో సంగారెడ్డి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ రాజా రెడ్డి మాట్లాడుతూ.. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, మత పెద్దలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. డీసీఆర్‌బీ సీఐ రమేష్ మాట్లాడుతూ .. బాల్య వివాహాలకు పాల్పడితే చట్టపరంగా శిక్షలు ఉంటాయని, రూ.1 లక్ష వరకు జరిమానా, రెండేళ్ల వరకు కారాగార శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీవో) రత్నం మాట్లాడుతూ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. బాల్య వివాహాల నివారణలో మత పెద్దల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు. స్కోప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీ ఉప్పలయ్య మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు వెంకటేశం, విష్ణుమూర్తి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ యాదగిరి, డీసీపీయూ సిబ్బంది లింగం, జిల్లాలోని సుమారు 100 మంది మత పెద్దలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటల కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- అక్టోబర్ 1లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి.
- టోకెన్ విధానం పారదర్శకంగా అమలు చేయాలి.. అదనపు కలెక్టర్ రెవెన్యూ సంగీత.



సంగారెడ్డి జిల్లా (ఉదయం ప్రతినిధి సెప్టెంబర్ 26)
ఖరీఫ్ (వానాకాలం) సీజన్ 2026- 27లో రైతుల నుంచి పంటల కొనుగోళ్లను పకడ్బందీ ప్రణాళికతో చేపట్టేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సంగీత సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నవంబర్ మాసం నుంచి వరి ధాన్యం మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు, గన్నీ సంచులు తదితరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో 227 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో దొడ్డు రకం ధాన్యానికి 196 కేంద్రాలు, సన్న రకం ధాన్యానికి 31 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో 97, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 97, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 31, ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఒకటి, మెప్మా ఆధ్వర్యంలో ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 1లోగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వెంటనే రిజిస్టర్‌లో నమోదు చేసి టోకెన్ జారీ చేయాలని సూచించారు. టోకెన్ విధానాన్ని పూర్తిగా పారదర్శకంగా అమలు చేయడంతో పాటు, రైతులు తీసుకువచ్చిన ధాన్యం తేమ శాతాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సంబంధించి కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచేలా చూడాలని, అన్ని వాహనాలకు జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోళ్లకు అనుగుణంగా అవసరమైన గన్నీ సంచులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. 3,348 టార్పాలిన్లు, 2 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, 37 గ్రెయిన్ కాలిపర్లు, 252 తేమ కొలిచే యంత్రాలు, 276 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 35 హస్క్ రిమూవర్లు, 2 డ్రైయర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. అవసరమైన చోట వీటిని అందుబాటులో ఉంచి కొనుగోళ్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి ధాన్యం కొనుగోలులో ఎఫ్‌ఏక్యూ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, రైతులకు సత్వరంగా నగదు చెల్లింపులు జరిగేలా ఓపీఎంఎస్‌లో వివరాలను వేగంగా నమోదు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు విధుల్లో నిర్లక్ష్యం వహించారనే ఫిర్యాదులు రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులు తెలిపారు. సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,441, గ్రేడ్ -ఏ రకానికి రూ.2,461 మద్దతు ధర ఉండగా, అర్హత కలిగిన సన్న రకం ధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ వర్తిస్తుంది. దీంతో సన్న రకం గ్రేడ్ -ఏ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,961 వరకు లభించనుంది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బాలసరోజ, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం ములుగు పట్టణ కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా ముత్యాల రాజు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుకొండ ముఖేష్

ములుగు, ఉదయం ప్రతినిధి సెప్టెంబర్ 26:
నాయీబ్రాహ్మణ సంఘం ములుగు పట్టణ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బొడ్రాయి వద్ద మిద్దెమీది సహదేవ్ అధ్యక్షతన నిర్వహించిన సంఘం సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ముత్యాల రాజు, ప్రధాన కార్యదర్శిగా వేల్పుకొండ ముఖేష్, సహాయ కార్యదర్శిగా రాంకోటి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో వేల్పుకొండ శరబందం, వేల్పుకొండ దేవేందర్, ముత్యాల ప్రకాష్, సీహెచ్. రమేష్, చెన్న వీరస్వామి, రామ్ నరేష్, అన్నం తిరుపతి, జస్వంత్, కోటి తదితరులు పాల్గొన్నారు.



యాచారంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



యాచారం, సెప్టెంబర్ 26, (మెట్రో ఉదయం):
తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిని పురస్కరించుకుని యాచారం మండల కేంద్రంలో రజక నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె సేవలను స్మరించుకున్నారు. రజాకార్లు, విసునూరు దేశ్‌ముఖ్ వంటి భూస్వాముల దౌర్జన్యాలను, వెట్టిచాకిరీని ధైర్యంగా ఎదిరించిన ఐలమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం, వార్డు సభ్యులు పాషా, వెంకట్‌రెడ్డి, సీపీఎం గ్రామ కార్యదర్శి తెల్గమల్ల యాదగిరి, రజక నాయకులు దశరథ్, భీముడు, యాదయ్య, అబ్బయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

అండర్ 19 ఖోఖోలో నూకపల్లి మోడల్ స్కూల్ ద్వితీయ స్థానం



జగిత్యాల, సెప్టెంబర్ 26, మెట్రో ఉదయం:
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన ఆటల పోటీలో ఎస్ జీ ఎఫ్ అండర్ 19 ఖోఖో బాలికల విభాగంలో నూకపెల్లి మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. గెలిపొందిన విద్యార్థులకు ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ బన్సీలాల్ ట్రోఫీ ని అందజేశారని, మోడల్ కాలేజీ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య, ఫిజికల్ డైరెక్టర్ మల్యాల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

లంచం తీసుకుంటూ ఏసిబీకి చిక్కిన అంగన్వాడీ సీడీపీఓ



జగిత్యాల జిల్లా, సెప్టెంబర్ 26, ఉదయం జిల్లా ప్రతినిధి:
జగిత్యాల జిల్లా మెట్ పల్లి లో అంగన్‌వాడీ టీచర్ల నుంచి రూ.63 వేల లంచం తీసుకుంటుండగా మెట్‌పల్లి సీడీపీఓ పద్మను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. కరీంనగర్ రేంజ్ ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ గొర్రె మధు ఆధ్వర్యంలో శనివారం ఈ ట్రాప్ నిర్వహించగా లంచం నగదు స్వీకరిస్తున్న సమయంలో సీడీపీఓను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మెట్పల్లి డివిజన్లోని 21 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి ఒక్కో అంగన్వాడీ సెంటర్ నుంచి 3000 చొప్పున మొత్తం 63000 రూపాయలు డిమాండ్ చేయగా బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. దీంతో శనివారం ఏసీబీ అధికారులు వలపన్ని లంచం తీసుకుంటుండగా సిడిపిఓ పద్మను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్టు తెలిపారు.

పోగొట్టుకున్న వివో మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేసిన చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్



చిట్యాల 26 మెట్రో ఉదయం న్యూస్
చిట్యాల మండలం అందుగుతండాకు చెందిన ఆలీమ్ అనే వ్యక్తి ఇటీవల తన వివో మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీనిపై బాధితుడు చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలను నమోదు చేశారు. ఈ క్రమంలో చిట్యాల పోలీస్ స్టేషన్ సీఈఐఆర్ పోర్టల్ కానిస్టేబుల్ లాల్ సింగ్ సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు చేసి, పోగొట్టుకున్న వివో ఫోన్ ఆచూకీని కనిపెట్టి రికవరీ చేశారు రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను నేడు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడైన ఆలీమ్‌కు స్వయంగా అందజేశారు. పోయిన తన విలువైన ఫోన్‌ను తక్కువ సమయంలోనే గుర్తించి అప్పగించినందుకు బాధితుడు ఆలీమ్ ఎస్సై పోచంపల్లి సతీష్ గారికి మరియు సీఈఐఆర్ కానిస్టేబుల్ లాల్ సింగ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ ఎవరైనా తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకుంటే కంగారు పడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని లేదా కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని ప్రజలకు సూచించారు

ఘనంగా ఐలమ్మ జయంతి



చిట్యాల,నల్లగొండ: సెప్టెంబర్ 26(మెట్రో ఉదయం):
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని చిట్యాల మండలంలోని చిట్యాల, వెలిమినేడు, వెంబావి, సుంకెనపల్లి, చిన్నకాపర్తి గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘం, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రభుత్వ కార్యాలయాలు, ఆయా గ్రామాల్లో ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూస్వామ్య, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా ఐలమ్మ సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్‌పర్సన్ గుండెబోయిన శ్రీలక్ష్మీసైదులు, సర్పంచ్‌లు బొంతల చంద్రారెడ్డి, గుణగంటి అలివేలు వెంకన్న, ఆవుల సునీత యాదయ్య, ఆవుల సుందర్, రజక సంఘం అధ్యక్షుడు గోలి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి గుండెపురి చంద్రయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, రజక సంఘం నాయకులు గోలి నర్సింహ్మ, గోలి అంజనేయులు, గోలి నరేష్, గోలి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభ స్వామికి పౌర్ణమి అభిషేకం



హుజూర్నగర్ సూర్యాపేట జిల్లా మెట్రో ఉదయం ప్రతినిధి
శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం బూరుగడ్డ పుణ్యక్షేత్రంలో ప్రతినెల పౌర్ణమిరోజు శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి అభిషేకము మరియు పూజలు ఈరోజు ఉదయం 9 గంటలకు నిర్వహించబడినది. శ్రీ అనంతపద్మనాభ స్వామి వారికి పూజా కార్యక్రమము గజమాల (పూలదండ) అలంకరణ వస్త్రాలంకరణ సహితంగా ఫలముల నివేదనకు 1500 రూపాయలుచెల్లించిన వారులి ఇమ్మడి రమేష్ ధర్మపత్ని పద్మ దంపతులు & కుటుంబ సభ్యులు నల్గొండ వాస్తవ్యులు, ఈ కార్యక్రమంలో:- ఆలయ కార్యానిర్వహనాధికారి ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్, ఆలయ ధర్మకర్తలు:- యరగాని సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడెపు నాగలింగం. అద్దంకి సంధ్య. పిట్టల గురవయ్య. కస్తల శంకర్. ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు. ములుగు రవితేజ. రంగనాథ్. వీరేశ్వరావు. కనకయ్య. గురవయ్య. మరియు కీర్తి. రజని. కావ్య. పుష్పలత. నాగమణి. లక్ష్మి. మనస్వి. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, జి శ్రీనివాస్ రెడ్డి. వై రమేష్. వై ఉపేందర్. మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,

మెడికవర్‌లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

- ప్రాణాపాయ స్థితి నుండి మహిళను కాపాడిన వైద్యులు



జగిత్యాల, సెప్టెంబర్ 26, ఉదయం జిల్లా ప్రతినిధి:
మెదడులో రక్తస్రావంతో పాటు అన్యూరిజం కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తన పనులను తానే చేసుకుంటున్నట్లు వైద్యులు శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన 60 ఏళ్ల కూరగాయల వ్యాపారి కౌసల్య రోజువారీ పనుల్లో భాగంగా ఉదయం లేచి పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్న కౌసల్యకు వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో మెదడులోని రక్తనాళంలో అన్యూరిజం ఉన్నట్లు నిర్ధారించారు. రక్తనాళం గోడ బలహీనపడటంతో ఒక ప్రాంతంలో బెలూన్‌లా ఉబ్బిపోయే పరిస్థితినే అన్యూరిజం అంటారని, అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు వివరించారు. కౌసల్యకు అన్యూరిజం రప్చర్ అయ్యే పరిస్థితిలో అత్యంత క్లిష్టంగా మారిందని, ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో ఎమర్జెన్సీగా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కుటుంబ సభ్యులకు పరిస్థితి, శస్త్రచికిత్సలో ఉన్న హెవీ రిస్క్ గురించి వివరించి వారి సమ్మతితో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం, ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉండటంతో సకాలంలో చికిత్స అందించి రోగి ప్రాణాలను కాపాడగలిగామని వైద్యులు పేర్కొన్నారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు

- గణేశుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26, ఉదయం:
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్‌లోని బాలాజీనగర్‌లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన గణనాథుడిని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజల శ్రేయస్సును ఆకాంక్షించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ధూళిపాళ్ల రాజేష్, స్థానిక నాయకులు కోలన్ నరసింహారెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నరేంద్ర చారి, వినయ్, శివయ్య, రామారావు, శ్రీనివాస్ రావు, సురేష్, కృష్ణ, నాయుడు తదితరులతో పాటు కాలనీ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

- బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



అంబర్ పేట్, సెప్టెంబర్ 26 (మెట్రో ఉదయం):
సంస్కృతి సాంప్రదాయాలతో ప్రతి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి పిలుపునిచ్చారు. వినాయక చవితిని పురస్కరించుకొని తుర్కపల్లి మండలం రుస్తాపురం గ్రామంలో యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గణేష్ చారి, వల్లభోజు నరసింహ చారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గణనాథులను ఏర్పాటు చేసుకోవడం చాలా గొప్పతనమన్నారు. వినాయకుని కృపతో దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ విగ్నేష్, రమేష్ గౌడ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన కల్పించిన కళాజాత బృందం



జగిత్యాల సెప్టెంబర్ 26, మెట్రో ఉదయం:
హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణ బస్టాండ్ ఆవరణలో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. జగిత్యాల జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాజాత బృందం పాటలు, కళారూపాల ద్వారా హెచ్ఐవీ వ్యాప్తి, నివారణ, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించింది. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, టీబీ సూపర్‌వైజర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. హెచ్ఐవీకి ప్రస్తుతం పూర్తిగా నివారణ చేసే మందు లేకపోయినా,ఏఆర్టీ మందులను వైద్యుల సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. చికిత్స తీసుకోవడం ద్వారా వైరస్ ఇతరులకు వ్యాపించే ప్రమాదాన్ని కూడా గణనీయంగా తగ్గించవచ్చని వివరించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని, సరైన సమయంలో పరీక్షలు చేయించుకుని అవసరమైతే ఏఆర్టీ చికిత్స పొందాలని పేర్కొన్నారు. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి లో ఏఆర్టీ లింక్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హెచ్ఐవీకి సంబంధించిన అనుమానాలు, సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097ను సంప్రదించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ రమేష్, టీబీ సూపర్‌వైజర్ ఆంజనేయులు, పద్మపాణి ఎన్జీవో లింక్ వర్కర్ రాణి, వైఆర్‌జీ కేర్ ఎన్జీవో సిబ్బంది రాజు, లక్ష్మణ్, నవ్య, గడ్డం రమేష్ కళాజాత బృందం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యం: జర్నలిస్ట్ గొర్రె అనిల్ యాదవ్



చిట్యాల 26 మెట్రో ఉదయం న్యూస్
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్ కార్డు అందేలా చూడాలని జర్నలిస్టులకు గతంలో అందుబాటులో ఉన్న రైల్వే పాస్ సౌకర్యాన్ని కరోనా సమయంలో నిలిపివేయడంతో ఐదేళ్లుగా జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైల్వే పాసులను తిరిగి పునరుద్ధరించడంతో పాటు పూర్తి రాయితీతో అందించాలనీ అనిల్ కోరారు జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు,హెల్త్ కార్డులు, ఉచిత ఆర్టీసీ బస్సు పాసులు, మెట్రో రైలు పాసులు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. అక్రిడిటేషన్ కమిటీల్లో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, జర్నలిస్టుల విషయంలో వివక్షకు తావు లేకుండా చూడాలని కోరారు జర్నలిస్టుల సంక్షేమం, గౌరవం, హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టి అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్ పాస్, రైల్వే పాస్, జర్నలిస్టుల రక్షణతో పాటు ఇతర సంక్షేమ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలని తెలిపారు.

పండుగలకే వీధి దీపాల వెలుగలా..? గ్రామస్తుల ఎన్నో ప్రశ్నలు...

- పండుగల సమయంలోనే వెలుగులు.. మిగతా రోజుల్లో చీకట్లేనా..?
- వీధి దీపాలు వెలగక గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు...
- మెయిన్ రోడ్డుకే వెలుగులు.. పక్క సందుల్లో చీకట్లే...
- వీధి దీపాల నిర్వహణపై అధికారుల దృష్టి ఎప్పుడు...?



కరకగూడెం , సెప్టెంబర్ 26 (ఉదయం) రిపోర్టర్, సారిక లింగయ్య..
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణపై గ్రామస్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పండుగలు, ప్రత్యేక కార్యక్రమాల సమయంలో మాత్రమే వీధి దీపాలు వెలిగిస్తున్నారని, మిగతా రోజుల్లో అనేక ప్రాంతాలు చీకట్లోనే ఉంటున్నాయని గ్రామాల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామాల్లో ప్రధాన రహదారుల వెంట కొన్ని చోట్ల వీధి దీపాలు కనిపిస్తున్నప్పటికీ, అంతర్గత వీధులు, చిన్న సందుల్లో మాత్రం దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అంటున్నారు. చీకటి కారణంగా పాములు, ఇతర విషపురుగుల భయం కూడా నెలకొంటోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడం మాత్రమే కాకుండా వాటి నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. పండుగల సమయంలోనే కాకుండా ప్రతి రోజూ వీధులు వెలుగులతో ఉండేలా చర్యలు తీసుకోవాలని, దీపాలను వెంటనే మరమ్మతులు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల పరిస్థితిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు....

వినాయకునికి 25 కేజీల భారీ లడ్డూ సమర్పించిన పులిమామిడి రాజు



సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26, (మెట్రో ఉదయం)
సదాశివపేట పట్టణంలోని పాతకేరి ప్రాంతంలో ఉషాకిరణ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి పులిమామిడి రాజు పాల్గొని ప్రత్యేక కలశ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి ఇష్టమైన లడ్డూను ప్రత్యేకంగా శివలింగం ఆకారంలో 25 కేజీల భారీ లడ్డూగా తయారు చేయించి స్వామివారికి సమర్పించారు. అనంతరం బామిని అరుణ--రవికుమార్ దంపతులు, చీలం మాధవి- సురేష్ దంపతులు వినాయకునికి చివరి కలశ పూజ నిర్వహించి కలశాన్ని కదిలించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పులిమామిడి రాజు వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కరీంనగర్‌కు చెందిన మహిళా కళాకారుల కోలాటం, చిటికెలు, అఘోర కళాకారుల ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల నడుమ వినాయకుడిని పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. కళాకారుల నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతతో పాటు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారు కూడా సంతోషంగా కళాకారులతో కలిసి స్టెప్పులు వేశారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో వార్డు ప్రజలు, మహిళలు, పురుషులు, ఉషాకిరణ్ యూత్ సభ్యులు పాల్గొని వివిధ రకాల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ఊబ చెరువులో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

శ్రీ నాగపల్లి లక్ష్మీ నరసింహస్వామి గిరి ప్రదక్షిణ

- ఆలయ కమిటీ చైర్మన్ బాపురాజు



వెల్గటూర్ సెప్టెంబర్ 26(మెట్రో ఉదయం) వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వద్ద గిరి ప్రదక్షిణ చేసారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ చేసారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అన్నదాతగా కన్నయ్య రామ్ చందర్ -శిరీష హైదరాబాద్ వారు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు, పూజారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో నైన్ పాక విద్యార్థి



చిట్యాల 26 మెట్రో ఉదయం న్యూస్
మహరాష్ట్ర లో ఈ నెల 27 నుండి 30 వరకు జరుగుతున్న సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టులో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామానికి చెందిన దొంతుల సనత్ ఎంపిక అయ్యాడు. స్థానిక స్పోర్ట్స్ ఫిజికల్ డైరెక్టర్ బండి ప్రసాద్ దగ్గర రెండు ఏండ్ల నుండి సాఫ్ట్ బాల్ లో శిక్షణ పొందుతున్న సనత్ ఇప్పటికే 4 సార్లు వివిధ రాష్ట్రస్థాయి సాఫ్ట బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభని చాటాడు, ఈ నెలలో మంచిర్యాల జిల్లా జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు నాకౌట్ స్థాయి చేయడంలో కీలక భూమిక పోషించి అద్భుతంగా బ్యాటింగ్ లో రాణించిన దొంతుల సనత్ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనబోయే తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్ మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికైనందుకు పాఠశాలకు మరియు నైన్ పాక గ్రామానికి ఎంతో గర్వకారణం అని తెలుపుతూ రాష్ట్ర జట్టుకు ఎంపికైన సనత్ కు మరియు ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రణీత, పల్లవి, ప్రవీణ్ కుమార్ ,రఘు, నాగరాజు ,శ్రీనివాస్ , కోటేశ్వరరావు, రఘునాథ్ , ఓదేలు, సిఆర్పి తిరుపతి మరియు గ్రామస్తులు తదితరులు జాతీయ స్థాయి క్రీడాకారుని అభినందించారు

వైభవంగా రాంమందిర్ వినాయక నిమజ్జనం..

- పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 26, (మెట్రో ఉదయం)
సదాశివపేట పట్టణంలోని రాంమందిర్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్రజలంతా ఐకమత్యంతో, సోదరభావంతో పండుగలను జరుపుకోవాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. వినాయకుడి కృపతో సంగారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు చీల మలన్న, కోడూరు అంజన్న, చింత గోపాల్, చింత సాయినాథ్, శ్రీధర్ రెడ్డి, నగేష్, చెన్నకర్, సంక్షేయ్ గౌడ్,నిజాంపురం అశోక్ , జోగులు ,మల్లికార్జున, వంశీ కట్కం కిరణ్ యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తువులు పంపిణీ

- విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలి
- 11వ వార్డు సభ్యులు వేల్పుల లక్ష్మీ - బాపు



చిట్యాల 26 మెట్రో ఉదయం న్యూస్
చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిట్యాల మండలం నుండి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు 14,17 విభాగాలలో చిట్యాల మండల కేంద్ర 11 వ వార్డు సభ్యులు వేల్పుల లక్ష్మీ ఆధ్వర్యంలో చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ చేతుల మీదుగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా CI సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ చూపాలని, చిట్యాల మండలం కు పేరు తీసుకురావాలని, క్రీడల ద్వారా శారీరక మరియు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు ముఖ్యంగా విద్యార్థినిలు వాలీబాల్ లో ప్రతిభ చూపెట్టడం హర్షనీయమన్నారు మరి తల్లిదండ్రులను అభినందించారు అదేవిధంగా 11 వ వార్డు సభ్యులు వేల్పుల లక్ష్మీ - బాపు మాట్లాడుతూ విద్యార్థినిలు అన్ని రంగాల్లో ముందుండాలని, క్రమశిక్షణతో ముందుకు సాగి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చాటాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి డి లు ఇంచార్జి హెచ్ ఎం రఘుపతి,పిడిలు సాంబమూర్తి, శ్రీనివాస్, శారద మరియు ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు..

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

- తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, స్ఫూర్తిదాయకం: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.



సెప్టెంబర్ 26, (మెట్రో ఉదయం) సంగారెడ్డి ప్రతినిధి
తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఈరోజు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, ఎస్‌బీ ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో గణపతి నిమర్జనం కార్యక్రమం లడ్డు వేలం

- మొదటి లడ్డును 4,30,000 వేలకు వేలంపాటలో సొంతం చేసుకున్న వరుణ్ ప్రత్యుషా.



పటాన్ చెరువు సెప్టెంబర్ 26 టమెట్రో ఉదయం
సంగారెడ్డి జిల్లా, పఠాన్ చేరు నియోజకవర్గం,ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి రుద్రారం గ్రామం గణేష్ గడ్డ శ్రీవరసిద్ధి వినాయక ఆలయంలో నవరాత్రుల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి, వేలం పాటలో కనివిని ఎరుగని రికార్డుస్థాయిలో ధర పలికిన లడ్డు. మొదటి లడ్డును 4,30,000/- రూపాయలకు రామచంద్రపురం పట్టణానికి చెందిన వరుణ్ ప్రత్యూష సొంతం చేసుకున్నారు. రెండవ లడ్డు 3,30,000/- వేలకు అత్తాపూర్ కు చెందిన సంపత్ రెడ్డి సొంతం చేసుకున్నారు. మూడవ లడ్డును 3,70,000/- పటాన్చెరు పట్టణానికి చెందిన మిద్దెల సాయి చరణ్ గౌడ్ వేలం పాటలో సొంతం చేసుకున్నారు. అనంతరం లడ్డును సొంతం చేసుకున్న భక్తులకు ఆలయ ఈవో లావణ్య మరియు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక స్వామిని దర్శనం చేయించి శాలువలతో సన్మానం చేశారు, నవరాత్రుల చివరి రోజు బ్రహ్మోత్సవాలు ముగింపు కార్యక్రమమునకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు విచ్చేసి గణేష్ గడ్డ సిద్ధి వినాయకుని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో లావణ్య ఆలయ సిబ్బంది ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి , కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు లతా వెంకటేష్, పాండు, వడ్డె గడ్డ రాజు, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి వెంకన్న గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

పిఎన్ఆర్ అసోసియేషన్ గణేష్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు

- 5000 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం.



పఠాన్ చేరు, సెప్టెంబర్26, ట మెట్రో ఉదయం
సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరువు నియోజకవర్గం, ఇంద్రేశం మున్సిపాలిటీ పిఎన్ఆర్ కాలనీ టౌన్షిప్ కాలనీ అధ్యక్షుడు గద్దె నాగరాజు యాదవ్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మంకు విక్రమ్ మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి రోజున గణనాధుని ప్రతిష్టించి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 12 వ రోజున లక్ష్మీ గణపతి హోమాలు, కుంకుమ అర్చన, చిన్నపిల్లల సాంస్కృతిక నృత్యాలు ఇక్కడికి వచ్చిన వారికి ఎంతగానో ఆకర్షించబడ్డాయి, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 13వ వార్డు కౌన్సిలర్ అంజలి దుర్గారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల దుర్గారెడ్డి ఇరువురు విచ్చేసి ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు, వినాయక స్వామి కృప కరుణతో ప్రతి ఒక్కరు బాగుండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ అసోసియేషన్,,గణేష్ ఉత్సవా కమిటీ సభ్యులు, పిఎన్ఆర్ టౌన్షిప్ కాలనీ వాసులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సాహితీ కవనం



కలానికి బలమై....

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

కళ్ళ ముందు కదలాడే
కాలాతీత దృశ్య మాలికలు
కొన్ని ప్రేరకాలు ఉత్ప్రేరకాలై
కదిలే భావాల విస్ఫోటనంలో
చెలరేగే బడబాలనం
విశ్వవ్యాప్తమై
సాహితీ వనాలు విరగబూసాయంటే.....!

అక్షర సైన్యంతో
అభాగ్యుల గోడుకు అండగా
నిలబడి
నిలదీసే దమ్ముతో దుమ్మురేపి
ప్రజాపక్షమై, ప్రాణవాయువై
పన్నీటిని కురిపిస్తుంది...!

సమసమాజ ఉద్ధరణనే
లక్ష్యంగా భావించి
ప్రశ్నించే తత్వాన్ని, తలవంచని
ధైర్యాన్ని
నిప్పులు చెరిగే ఆవేశవెల్లువలు
ఎన్నెన్నో కలానికి బలమై నిలిచి
సాధించిన ఘన చరితల
పూల బాటలెన్నో.....!

ఇప్పుడు లక్ష్యాలై
నాటి చరితల సాక్ష్యాలకు
నిలువెత్తు నిదర్శనమయ్యి
సాహితీ క్షేత్రానికి, కొత్త దారులు
ఎప్పటికప్పుడుగమ్యపు దివిటీలను పడుతూనేవుంది...!

ఇంకేం...!
రండి...! నవయువ
కవితా సుమాల్లారా...
ఆరోగ్య సమాజం కోసం
అక్షర లక్షల భావాలు చల్లండి
అంకురించే ప్రతీ కల
భావితరానికిమహా వృక్షమై
నిలవడానికి.....!!.



రచన: సాహిత్య శ్రీ, సాహిత్య పద్మ డా చిందం సునీత కరీంనగర్

నిమజ్జనం

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

ఇలకు
ఐరావతమేదో దిగివచ్చి తిరుగాడుతున్నట్లు
కొలువు తీరిన పార్వతీ పుత్రా!
పిండి బొమ్మవో
మట్టి బొమ్మవో...
మహికే కళవైనావు
మూషికవాహనా!...
వరములనిచ్చి
పరివారముతో తరలి వెళ్తున్నావా..
గజాననా!..
పవిత్ర పత్రీ పుష్ప సమేతుడవై భక్త జన సందోహంతో కోలాహలంగా
సాగుతుంది నిమజ్జనం... ఏకదంతుడా...
అడుగడుగునా హారతులు.. మేళతాళాలతో ఒక్కనువ్వే....
వేల రూపాలలో వేడుకగా జగమంతా ఊగుతుంది...
పరవశంతో..
కనులవిందుగా మనసు నిండుగా...
వర్ష హర్షాల సమేతంగా..
ఎల్లినోతో ఎండిన జలాశయాలలో సాగనంపుటెట్లు
అనుకొనుచుండగా
వరుణుడే తోడైనాడీ వేళ..
వరసిద్ధి వినాయకా!
మన్ను నించి వచ్చి
మిన్నంటిన వేదికలలో వేడుకవై
గంగమ్మ ఒడికి
చేరుకుంటున్నావు
శుభములిచ్చేశీ దుకు మళ్ళీ
రావయ్యా! విద్యా వివేకాలతో
మానవాళి వర్ధిల్లాలని దీవించు!



Dr వై. శ్రీ దేవి పాలకొల్లు

శుభవేళ

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

చిగురుటాకు అధరాలపైన
చిరుదరహాసంతో నవ్విస్తూ...
ప్రేమాభిమానాలను కలగలిపి
చిలిపిమాటలతో నువు మురిపిస్తే..
నా ఎద నర్తిస్తుంది బాలా!

నన్నెంతగానో మైమరపించే
నీ మేనిగంధం నన్నలరిస్తూ
నల్లని కురుల మాటున
నునుసిగ్గువిరుల దాచుకుంటుంటే
నా మది పులకిస్తుంది చాలా!

విన్నట్టి..చదివినన్ని కథలన్నీ
కన్నట్టి మధురస్వప్నాలన్నీ
ఇలలో అందిన అమూల్యస్వర్గాలై
నను చేరిన అపూర్వ "శుభవేళ"...
నా కంఠాన చేరినట్లే వర'మాల!



వల్లాల విజయలక్ష్మి,, ఆలేరు

టైమ్ వచ్చేదాకా టైమ్ ఇవ్వాలి

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

విత్తనం వేస్తే... చెట్టు వెంటనే పెరిగిపోదు.
కానీ మన జీవితంలో మాత్రం అన్నీ "ఇప్పుడే" జరిగిపోవాలట!
డైట్ మొదలుపెట్టగానే బరువు తగ్గాలి... లేక పెరగాలి,రెండు రోజుల్లో అద్దంలో మార్పు కనిపించకపోతే డైట్‌కే దండం పెట్టేస్తాం!
ఇంటర్వ్యూ ఇచ్చామంటే... ఇంటికి చేరకముందే జాబ్ ఆఫర్ మెయిల్ రావాలట!
పరీక్ష రాశామంటే,ఫలితాలు రాకముందే ర్యాంక్ ఊహించేసుకోవాలి!
కొత్త బిజినెస్ మొదలు పెడితే మొదటి నెలలోనే లాభాలు రావాలట!
జిమ్‌కి నాలుగు రోజులు వెళ్తే,సిక్స్ ప్యాక్ ఎందుకు రాలేదని బాధ!
ఒక పుస్తకం చదివితే,
వెంటనే జ్ఞానం అంతా తలలోకి వచ్చేయాలట!
ఒక్కసారి ప్రయత్నిస్తే, విజయం తలుపు తట్టి "సర్, నేనే ఒచ్చేసా" అనాలట!ఒకేఒక మొక్క నాటి,నీడ కోసం దాని కింద కూర్చోవాలంటే ఎలా?
అలాగే ఒక ప్రయత్నం చేసి ఫలితం కోసం తొందరపడితే ఎలా?
మనకు విత్తనం నుంచి చెట్టు వరకు ఓపిక ఉంది,
కానీ మన కలల విషయంలో మాత్రం "ఫాస్ట్ ఫార్వర్డ్" బటన్ కావాలి!
నిన్న మొదలుపెట్టిన అలవాటు ఇవాళే జీవితాన్ని మార్చేయాలని ఆశిస్తాం.నిన్న నేర్చుకున్న నైపుణ్యం ఇవాళే గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకుంటాం.కానీ ఎదుగుదలకి కూడా తనకంటూ ఒక కాలం, ఒక క్రమం ఉంటుంది.
ప్రకృతికి టైమ్ ఇస్తాం, మన ప్రయత్నాలకు మాత్రం ఇవ్వం.

ఎప్పటికైనా గుర్తుపెట్టుకోవాల్సింది
ఒక్కటే "టైమ్ వచ్చేదాకా... టైమ్ ఇవ్వాలి!" మరి

కొత్త విరిత

బోయి భీమన్న

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

దళిత దీరువు బోయి భీమన్న
గోదావరి తీరాన మామిడి కుదురు గ్రామాన పాలేరు ఇంట జన్మనెత్తిన వాగ్దేవి పుత్రుడు... పుట్టిననేల
నడిచిన దారి సమాజ చైతన్య వేదిక....
తన సాహిత్యంతో దళిత విప్లవానికి ధరణిలో
దారి చూపిన మహా వ్యక్తి.
అంబేద్కర్ శిష్యుడై ఆయన రచనలను తెలుగులో అనువదించిన భాషా ప్రవీణ..
ఎన్నెన్నో సమకాలీన సమస్యలకు తన రచనలలో పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ
ప్రజా హృదయాలను
గెలుచుకున్న కవిత్వసార్వభౌముడు...
పద్మ విభూషణ్ బిరుదును పొందినసాహితీఆణిముత్యం..
గుడిసెలు కాలిపోతున్నాయి గ్రంథానికి కేంద్ర సాహితీ అవార్డు పొందినఅక్షరకృషివలుడు..
సాహిత్య ప్రపంచాన కీర్తి శిఖరమై అలరారుతున్న
బోయి భీమన్న మహానుభావులకు జన్మదిన శుభాకాంక్షలు.... మీ ఉన్నత వ్యక్తిత్వానికి అక్షర అభిషేకాలు...



శ్రీమతి సత్య వీణ మొండ్రేటి

మెట్రో.....నానీలు

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

(1)
ఆడపిల్లలు ఆడేది
పబ్బుల్లో...
అట్లతద్దె చూడలేక
మొహం చాటేసింది

(2)
పట్టు పావడాలకు
కాలం చెల్లింది
పీలికలన్నీ
పెత్తనం చేస్తున్నాయి

(3)
నోములన్నీ
మూగనోము పట్టాయి
నాగరికత
వెర్రితలలు వేసింది

(4)
అట్లతద్దె అని
అట్లు కోసం చూసింది
స్టార్ హోటల్లో
పిజ్జా వెక్కిరించింది

(5)
ఆ న్లైన్లో
నోములు
రికార్డెడ్ మంత్రాలు
దేవుడికి వాట్సప్
ఉందో...! లేదో...!



కాసర లక్ష్మీ సరోజా రెడ్డి
జంగారెడ్డిగూడెం

శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయ డానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి.

దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.

మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

పాదాల వద్ద వాపులు తరచూ వస్తున్నాయా..? అందుకు కారణాలేంటి.. ఏం చేయాలి..?

ఎక్కువసేపు నిలబడటం, ప్రయాణాలు చేయడం లేదా ఒకే స్థితిలో కూర్చోవడం వల్ల చీలమండలు వాపు రావడం సాధారణం. అయితే ఈ వాపు తరచుగా కొనసాగితే, అది లోపల ఉన్న ఆరోగ్య సమస్యలకు సంకేతంగా మారవచ్చని వైద్యులు చెబుతున్నారు. వైద్యులు ఇలాంటి పరిస్థితుల్లో ఆంకిల్ స్వెల్లింగ్ టెస్ట్ లేదా పిట్టింగ్ ఎడిమా టెస్ట్ అనే సులభమైన పరీక్ష ద్వారా శరీరంలో ద్రవం నిల్వ ఉందో లేదో పరీక్షచేస్తారు. ఈ పరీక్ష చాలా సులభంగా ఉంటుంది. చీలమండలం దగ్గర లేదా కాలి మోకాలిపై వైద్యుడు కొన్ని సెకన్లు వేళ్లతో నొక్కి వదిలేస్తారు. నొక్కిన తర్వాత చర్మం వెంటనే మామూలు స్థితికి వస్తే పెద్ద సమస్య ఉండకపోవచ్చు. కానీ ఆ చోట చిన్న గుంతలా మిగిలితే దానిని పిట్టింగ్ ఎడిమా అంటారు. ఇది శరీరంలో ద్రవం ఎక్కువగా నిల్వ ఉన్న సంకేతంగా పరిగణించబడుతుంది.

కారణాలు ఇవే..

శరీరంలో ద్రవం ఎక్కువగా పేరుకుపోవడానికి ముఖ్య కారణం రక్తప్రసరణలో లేదా ద్రవ సమతుల్యంలో లోపం రావడం. గురుత్వాకర్షణ వల్ల ఈ ద్రవం కాళ్లు, పాదాల దగ్గర ఎక్కువగా చేరుతుంది. గుండె, మూత్రపిండాలు లేదా కాలేయం సరిగా పనిచేయకపోతే ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుందని వైద్యులు చెబుతున్నారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు కూడా కాళ్ల వాపు కనిపించవచ్చు. ముఖ్యంగా గుండె రక్తాన్ని సరిగ్గా పంపించలేకపోతే రక్తప్రసరణ మందగిస్తుంది. దీని వల్ల ద్రవం కాళ్లలో పేరుకుపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసట, అకస్మాత్తుగా బరువు పెరగడం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. అలాగే మూత్రపిండాలు శరీరంలో ఉండే అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. అవి సరిగా పనిచేయకపోతే ద్రవం శరీరంలోనే నిల్వ అయి కాళ్లు, పాదాలు, కొన్నిసార్లు ముఖం కూడా వాపు రావచ్చు.

కవితోదయం

సాహితీ కననం

చిలక కొరికిన జామ

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

చిగురాకుల పసి అరచేతుల్లో
జామచెట్టు పచ్చని కలలు కంటోంది,
కొమ్మల ఊయలలో చిలకల పరివారం
వసంతపు వేడుకను విందారగిస్తోంది.
పండిన జామలు కొమ్మలకే కాదు
చెట్టమ్మ గుండెలకు వేలాడే తీపి దీపాలు,
వాటిపై వాలిన చిలక ముక్కు
ప్రకృతి గీసిన తొలి చిత్రకారుడి కుంచె.
చిలక కొరికి వదిలిన ఆ జామ,
గాయపడిన పండేమీ కాదు,
రెక్కల ప్రేమకు మిగిలిన ముద్దు గుర్తు,
తీపిని రుచి చూసిన పచ్చని సంతకం.
మనిషి కంటికి కనిపించేది ఒక కొరుకు,
కవి కంటికి కనిపించేది ఒక కథ,
ఆ చిన్న గాటులో దాగి ఉంది
చిలక నాలుక తాకిన వసంత రహస్యం.
జామ గుజ్జులో తేనె కరిగినట్టు,
చిలక పాటలో ఉదయం కరిగిపోతోంది,
ఆకుల మధ్య జారిన సూర్యకిరణం
పండ్లపై బంగారు అక్షరాలు రాస్తోంది.
గాలి కొమ్మలను మెల్లగా ఊపుతుంటే,
చిలకల రెక్కలు పచ్చని పద్యాలవుతున్నాయి,
తోటంతా ఒక చిత్రకారుడి కాన్వాసై,
ప్రతి పండూ ఒక మధుర కవితగా మారుతోంది.
చిలక కొట్టిన జామ పండ్లందురు
ముద్దు మురిపెంగా మచ్చలతోనే అందంగా,
ప్రేమ తాకిన చోట గాయం కూడా కళే,
ప్రకృతి చేతిలో ప్రతి మచ్చా ఒక కవితే.



రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు. చరవాణి : 9866179385

గులాబీల పరిమళం - ప్రేమకు ప్రతిరూపం

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM



.
అందమైన గులాబీ పువ్వు వెనుక
ముళ్ళు సహజమే
మాటలలో వర్ణించలేని ప్రేమకు
ప్రతీకయే గులాబీ
స్వచ్ఛమైన నిర్మల ప్రేమ వెనుక
ఎన్నో కన్నీళ్ళు
ఎన్ని అవాంతరాలు ఎదురైనా
వాడిపోని అనుబంధం ప్రేమ బంధం.


గులాబీ అందం తాత్కాలికమే
వాడిపోయి మొక్కనుండి రాలిన
ఎన్నాళ్ళు ఉన్నదన్నది గాక
ఉన్నంత సేపు దాని అందం పరిమళం
అపురూపం .

పరమేశ్వరుని మెడలో పూలదండగా అయిన
స్త్రీమూర్తుల జడలో పూమాలగానైన
గులాబీ అందమే వేరు .
అలాగే నిజమైన ప్రేమికుల
పరిమళం జీవితాంతం ఉంటుంది.
ముళ్ళు ఉన్న గులాబీ అందం మధురమే
కష్టాలు కన్నీళ్ళు ఉన్న నిస్వార్థ
ప్రేమ శాశ్వతమే..!



కవి మిత్ర, సాహిత్య రత్న ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్ (పుష్యమి) సెయింట్ లూయిస్ అమెరికా.

ఉసురు



ఉసురు అంటే కేవలం ఊపిరి మాత్రమే కాదు
మనిషి ప్రాణంలో నిండిన జీవ చైతన్య నాదం.
ఎండిన చెట్టు చిగురించడానికి నీరు ఎంత అవసరమో
మనిషి బ్రతకడానికి ఆశల ఉసురు కూడా అంతే ముఖ్యం.

ఆకలితో అలమటించే పేదవాడి కడుపు కోతలో
రగిలిపోయే నిట్టూర్పు ఒక పేదవాడి ఉసురు.
ప్రేమించిన మనసును దారుణంగా గాయపరిస్తే
కన్నీరై కరిగే వేదన బాధితుడి ఉసురు.

అన్యాయపు ఆక్రమణలకు చెట్లు కూలిపోతుంటే
విలపించే ప్రకృతి ఒడిలోని అడవి ఉసురు.
చెమటోడ్చి పంట పండించే రైతుకు ధర దక్కక
మట్టిలో కలసిపోయే ఆశలే రైతు ఉసురు.

పసిపాప నవ్వుల్లో వెలిగేది అమాయకపు ఉసురు
ధర్మానికి దారి చూపేది నీతిమంతుడి ఉసురు.
ఎవరి మనసునూ గాయపరచక బ్రతకడమే గొప్పతనం
పరుల శాపమై మారకూడదు మన చుట్టూ ఉన్న ఉసురు.

ఒకరి కన్నీటికి కారణమైతే ఆ పాపం ఊరికే పోదు
తగిలిన ఉసురు ఏనాటికైనా కాలమై తిరిగి కొడుతుంది.
అందుకే ప్రతి ప్రాణినీ ప్రేమతో ఆదరిద్దాం
అందరి ఉసురులోనూ దైవత్వాన్ని దర్శిద్దాం.



తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు, రిటైర్డ్ సాఫ్టేర్ ఇంజనీర్, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ, ఇస్రో, షార్, శ్రీహరికోట సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

మౌన స్వరం

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM



రణగొణ ధ్వనులు చేశా ---
రాగాలై లోకాన్ని తాకా,
అలజడి మధ్యలో నడిచా,
అంతరంగాలను కదిలించా!

రహస్యంగా చెంతకు పిలిచా ---
రాగద్వేషాల దూరం చేశా,
నిశ్శబ్దంలోకి శ్రోతలను
నెమ్మదిగా మళ్లించా!


ఎన్నుకున్న మాటలే చెప్పా ---
ఎదలో ఎన్నో భావాలు పుట్టించా,
మాటలకు అందని సత్యాన్ని
మౌనంగా పరిచయం చేశా!

చివరికి నేనే మౌనమై ---
మనసుల లోతుల్లో దాగి,
వినిపించని స్వరంగా మారి ---
విశ్వమంతా పలికించా!

ఆకాశం క్రిందికి దిగా ---
సూర్యకిరణాల్లో ప్రసరించా,
గాలి తెరల్లో పయనించా,
నదీ జలాల్లో ప్రవహించా!

చెట్ల నీడల్లో దూరా ---
చల్లని ప్రాణమై నిలిచా,
రంగుల పువ్వులు పూయించా,
సుమాల సౌరభాలు వీయించా!

పక్షుల గానంలో పలికా ---
పిల్లల నవ్వుల్లో మురిసా,
గుండె శ్వాసల్లోకి వెళ్లా,
కమ్మని గీతమై నిలిచా!



గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.

"రాజకీయ") నాయకులు"

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

ప్రజలంతా పవిత్రమైన
ఓటనే ఆయుధంతో
ఐదేండ్ల దాక తమ నియోజకవర్గాన్ని

పచ్చగా చూసుకుంటాడనే
నమ్మకంతో గెలిపిస్తే

నాయకులు మాత్రం ?
తమ సొంత లాభాల కోసం
"బి" ఫామ్ ఇచ్చిన
పార్టీకే ఎసరు పెట్టి

ఏలికలో ఏ పార్టీ ఉంటే
ఆ పార్టీ దిక్కు---
దొంగ చూపులు చూస్తూ
గొడమీది పిల్లిలా జంపు చేయటం
ఒక అనవాయితీ అయిపోయింది
హాయ రాం గయారాం
అది రాజ్యాంగానికి
విరుద్ధమని తెల్సినా సరే
ఒకప్పటి నాయకులు
నీతి నిజాయితీకి
నైతిక విలువలకు
కట్టుబడి ఉండేటోళ్లు

ప్రాణం పోయినా
నమ్ముకున్న పార్టీని
వదిలేటోళ్లు కాదు

చిన్న పొరపాటు జరిగిన
తన పదవికి రాజీనామా చేసేవారు
వెనకముందుఏమీఆలోచించకుండా

సుప్రీంకోర్టు తీర్పు
ప్రభుత్వాలకు(రాజకీయ)నాయకులకు
చెంపదెబ్బ లాంటిది

పార్టీ ఫిరాయించిన నాయకులను
ఎన్నికలలో తిరిగిపోటీ చేయకుండా
చట్టసభల్లో మార్పులు
తేవలసిన అవసరం ఎంతైనా ఉంది
మళ్లా మళ్లా ఇలాంటి తప్పులు
తిరగబెట్టకుండాచూడాల్సిన
బాధ్యత ప్రభుత్వాల మీదా

ఏలేటోళ్ల పైన
ఎంతైనా ఉండి సుమా!



కలం పేరు: స్కందన్
రచన: గోపు కమలాకర్ ఉర్సు
సుభాష్ నగర్
వరంగల్
9440561269

తమాషైన్ది కాదు తలకొరిమి...

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

తలకొరివి పెట్టడం అనే పని సమాజాన తమాషైన్ది కాదు.
గౌరవప్రదమైన రీతిలో శాస్త్రోక్తంగా చేసేటి పని తలకొరిమి.
ఏ పనినైనా తేలికైనది అంటూ నవ్వుతూ చెప్పడం కాదు.
ఒకటికి పదిసార్లు ఆలోచించి నలిగిన మనసుతో చెప్పాలి.
ఒక పని గురించి ప్రణాళిక వేసి అమలుచేయాలి సరైన రీతిలో.
నేనొక్కడినే చేయగలను అంటూ అతిగా ఆత్మవిశ్వాసం పెంచుకోవద్దు.
నలుగురిని కలుపుకొంటూ పని విభజన చేస్తే, పని సులభం అవుతుంది.
ఒక పనిని తేలికగా తీసుకుంటే చివరకు సమస్య తలకొరిమిగ మారుతుంది.
ఏ పనినయినా తేలిక అనుకుంటే పెరుగుతుంది సమస్య.
ఒక పనిని చేసేటప్పుడు సరైన అంచనా వేయడం అవసరం.
ఆఖరికి తలకొరిమికి కూడా అవసరం వారసులు, బండెడు కట్టెలు.
పాడె మీద మోయటానికి కావాలి నలుగురు మనుషులు. ఆ నలుగురు.
స్మశానంలో కాదు మీద కాల్చడానికి కూడా అవసరం కాటికాపరి, మనుషులు.
ఆఖరికి మనిషి దహనకాండ కోసం, మంత్రాలు చదివే పురోహితుడు.
అదేపనిగా నిజాలను చెబుతూ పోతే తగ్గుతుంది, చుట్టాల సంఖ్య కూడా.
నిజం మాట్లాడితే మనసుకు నొప్పి. అబద్ధం మనసునే చంపుతుంది.
కాలం మనది కానప్పుడు నేర్పుతుంది , ఎన్నో కఠినమైన గుణపాఠాలను.
బయటకు చిన్న విషయంలా కనిపించేది చివరకు తలకొరిమి కావచ్చు.
అయినా పైకి కనిపించే నవ్వులు కాకపోవచ్చు, నిజమైన నవ్వులు.
తమాషా అనుకున్న క్షణమే, కఠినంగా మారితే తట్టుకోలేము మనము.
అదే కాలం ఎదురుతిరిగి మనల్నే ప్రశ్నించే కాలం మరలివస్తుంది
అందుకే ఒక పనిని తేలికగా తీసుకుంటే, నవ్వేముందు ఆలోచించాలి,
ఒక మాట మాట్లాడేముందు ఎప్పుడూ మనసుతో మాటలను తూచాలి.
సరదాగా చేసే పరుగు, శిక్షణ పొందితే తీసుకుని రావచ్చు, దేశానికి పతకాలు.
గురి చూడడం నెర్చుకుంటే తీసుకుని రావచ్చు, ఆర్చరీలో పతకాలు.
ఏ పనిలోనైనా అవసరం నైపుణ్యం.
మారాలి పరిస్థితులకు అనుగుణంగ.
కృషి, దీక్ష,పట్టుదలతో ఏ రంగంలోనైనా సాధ్యమౌతుంది, విజయము.



రచన:ముక్కా సత్యనారాయణ, పెనుగంచిప్రోలు

ఆత్మీయ వాన

9581419999
ఉదయం
WWW.METROUDYAM.COM

వాన పడితే నేలంతా తడిసినట్లే,
ఎద కూడా అనుభూతులలో తడిసి
వాత్సల్యాలను మొలకెత్తిస్తుంది.

నన్ను స్పర్శించిన చినుకులన్నింటిలో
ఎన్నో ఆత్మీయతలను దర్శించాను,
ఎన్నెన్నో మమతామృతాలను సేవించాను.

నుదుటిపై చినుకు జారితే
అమ్మ ముద్దు పెట్టినట్టుంటుంది.

భుజాలపై వాలితే
నాన్న ఆప్యాయంగా భుజం తట్టినట్టుంటుంది.

మెడను ముద్దాడితే
స్నేహితుడు చెక్కిలిగిలి పెట్టినట్టుంటుంది.

బుగ్గలను తడిపితే
నాయనమ్మ ప్రేమగా నిమిరినట్టుంటుంది.

చెట్టు కొమ్మల నుంచి పండును రాల్చే
గాలివానను చూస్తే
వస్తూనే తాయిలాలు తెచ్చే
అమ్మమ్మ గుర్తుకొస్తుంది.

అప్పుడప్పుడు చిన్నగా ఉరుముతూ
కురిసే వానను చూస్తే
మా తాతయ్యలిద్దరూ కలిసి మందలిస్తూ
ప్రేమను పంచుతున్నట్టుంటుంది.

నిలువెల్లా నన్ను తడిపేసి
మనసుని పులకరింపజేసిన వేళ,
ఆత్మీయులందరూ ఒకేసారి వచ్చి
నన్ను హత్తుకున్నట్టుంటుంది.

ఇది వానతో ఉన్న బంధం మాత్రమే కాదు,
ప్రకృతితో పెనవేసుకున్న ప్రేమబంధం.

ప్రకృతి తత్వాన్ని మరచి
వికృతి చేష్టలతో ముందుకు
సాగినప్పుడు,

వాన తుఫానై,
పిడుగులతో గర్జించినప్పుడు
"చేస్తున్న కర్మలు జాగ్రత్త,
సాగిస్తున్న జీవితం జాగ్రత్త" అని
కాలమే హెచ్చరించినట్లు ఉంటుంది.

చివరికి నన్ను నేను పరిశీలించుకుంటూ
నిశ్శబ్దంగా నిలిచిన క్షణంలో,

వాన ఎలిసిపోతూ నెత్తిమీద జార్చిన
ఆ చివరి చినుకులను తడిమితే,
చల్లగా బతకమని దీవిస్తూ
దేవుడు చల్లిన అక్షింతల్లా
అనిపిస్తాయి.



పూకా రమేష్, రావికమతం, అనకాపల్లి

మెట్రో ఉదయం
జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం
27.09.2026

2027 వరల్డ్ కప్‌తో ముగిస్తా..



రాబోయే వన్డే ప్రపంచకప్ తనకు చివరిదని విరాట్ కోహ్లీ స్పష్టం చేశాడు. ప్రస్తుతం వన్డేలు మాత్రమే ఆడుతున్న 37 ఏండ్ల కోహ్లీ ఎలాగైనా ఈ కప్‌ను ముద్దాడటమే తన అంతిమ లక్ష్యమని అన్నాడు. 'నేను ఆడే చివరి ప్రపంచకప్ ఇదే. అదే నాకు అతిపెద్ద ప్రేరణ. మైదానంలో నా సర్వస్వాన్ని ఒడ్డి ప్రపంచకప్‌ను గెలవడమే నా లక్ష్యం. దానికోసం ఏం చేయడానికైనా నేను సిద్ధంగా ఉన్నాను' అని కోహ్లీ చెప్పాడు. 2011లో ధోనీ సారథ్యంలో వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్న కోహ్లీ.. వన్డే ప్రపంచకప్‌లో ఆడేందుకు తీవ్రమైన శారీరక, మానసిక శ్రమ అవసరమని పేర్కొన్నాడు.

రోకోపై ఫోకస్.. నేడు విండీస్‌తో భారత్ తొలి వన్డే

మ. 2 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియోస్టార్‌లో లైవ్



తిరువనంతపురం: వచ్చే ఏడాది జరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని టీమిండియా స్వదేశంలో వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. ఆదివారం జరిగే తొలి పోరులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ప్రపంచకప్‌కు ముందు భారత్ 14-20 వన్డేలు మాత్రమే ఆడనుండటంతో ప్రతి మ్యాచ్‌నూ ఉపయోగించుకోవాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ (రోకో)సన్నద్ధతతో పాటు యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీష్ రెడ్డి లాంటి యువ ఆటగాళ్లకు తగినంత మ్యాచ్ ప్రాక్టీస్ కల్పించనుంది.మరోవైపు, న్యూజిలాండ్, శ్రీలంక చేతిలో వన్డే సిరీస్‌లు ఓడిపోవడమే కాకుండా విండీస్ బోర్డు తమ కాంట్రాక్ట్ ఫీజుల్లో 25 శాతం కోత విధించడంతో కరీబియన్ ఆటగాళ్లు అసంతృప్తితో ఉన్నారు. మైదానంలో, వెలుపల అనేక ఆర్థిక, మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్న విండీస్ జట్టు.. భారత్‌కు ఏమేరకు పోటీ ఇస్తుందో చూడాలి.

టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా 'ముత్తూట్'.. బ్యాటుపై క్రికెటర్ల సంతకాలు..!



భారత క్రికెట్ జట్టు టైటిల్ స్పాన్సర్ల జాబితాలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ చేరింది. బంగారంపై రుణాలతో అందరికీ చేరువైన ఈ సంస్థను టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ప్రకటించింది. శనివారం సందడిగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. అనంతరం భారత క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్ తదితరులు ముత్తూట్ ఫిన్‌కార్ప్ అని రాసున్న పెద్ద బ్యాటుపై సంతకాలు చేశారు. ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులు దక్కించుకుంది. వచ్చే రెండేళ్ల పాటు టీమిండియా జెర్సీలపై ముత్తూట్ పేరు తళుక్కుమననుంది. బ్లూ ముత్తూట్ పేరుతో టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరించనుందీ కంపెనీ. ఈ విషయాన్ని బీసీసీఐ శనివారం అధికారికంగా వెల్లడించింది. ముత్తూట్, బీసీసీఐ ప్రత్యేకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్రికెటర్లు కోహ్లీ, రోహిత్, కోచ్ గౌతం గంభీర్‌లు, టీమిండియా సభ్యులు పాల్గొన్నారు.

ఆపై.. ముత్తూట్ ఫిన్‌కార్ప్ అని నీలం రంగులో రాసున్న పెద్ద బ్యాట్ మీద ఆటగాళ్లు ఒక్కొక్కరుగా సంతకాలు చేశారు. ప్రస్తుతం ద్వైపాక్షిక సిరీస్‌లో భారత జట్టు టైటిల్ స్పాన్సర్‌గా కంపా, ఎస్‌బీఐ లైఫ్, చాట్‌జీపీటీలు ఉన్నాయి. ఇప్పుడు వీటి సరసన ముత్తూట్ ఫిన్‌కార్ప్ కూడా చేరనుంది. రెండేళ్ల కాలానికి బీసీసీఐతో ముత్తూట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అంటే.. 2028 మార్చి 31 వరకూ ఈ హోదాలో కొనసాగనుందీ కొచ్చికి చెందిన ఫైనాన్స్ కంపెనీ.

ఒక్క మ్యాచ్ ఏ 4.85 కోట్లు

సొంతగడ్డపై త్వరలో వెస్టిండీస్‌తో జరుగనున్న వన్డే సిరీస్‌తో టీమిండియా టైటిల్ స్పాన్సర్‌గా ముత్తూట్ ప్రయాణం మొదలవ్వనుంది. అక్టోబర్ 16 నుంచి విండీస్‌తో వన్డే సిరీస్ నుంచి బ్లూ ముత్తూట్ పేరుతో ఈ కంపెనీ పేరు మరింత మందికి చేరువకానుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన బీసీసీఐ టైటిల్ స్పాన్సర్‌షిప్ హక్కులకు ముత్తూట్ ఫైనాన్స్ భారీగానే ఖర్చు చేసింది. టీమిండియా ఒక్కో మ్యాచ్‌కు కనీస ధర రూ.4.85 కోట్లు కాగా.. బేరసారాల అనంతరం ఈ మొత్తం కాసింత తగ్గనుంది. 2028 మార్చి 31 వరకూ రెండేళ్లలో.. టీమిండియా స్వదేశంలో 35 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడనుంది. వీటిలో 10 టెస్టులు, 12 వన్డేలు, 13 టీ20లు ఉన్నాయి. ఈ మ్యాచుల్లో భారత క్రికెటర్ల జెర్సీపై ముత్తూట్ ఫిన్‌కార్ప్ పేరు మెరవనుంది.

చిత్రోదయం

ఏఐ ఏమీ చేయలేదు!



'నన్నేం చేయలేవురా' అని అరుంధతి అన్నట్టే ఆర్టిస్ట్‌లను ఏఐ ఏమీ చేయలేదని హాలీవుడ్ బ్యూటీ మారియన్ కొటిల్లాడ్ అంటున్నది. సమస్త రంగాలనూ ఏఐ ఏలుతుందని చాలామంది చెబుతుంటే మారియన్ మాత్రం మానవ సృజనకు ఏఐ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదని కొట్టిపడేసింది. హాలీవుడ్, యూరోపియన్ సినిమాలతో ప్రపంచానికి పరిచయమైన ఫ్రెంచ్ నటి మారియన్ కొటిల్లాడ్ ఇటీవల జరిగిన 'సాన్ సెబాస్టియన్ ఫెస్టివల్'లో డోనోస్టియా అవార్డ్ అందుకున్నది. ఆ సందర్భంగా ఏఐ వినియోగం గురించి జరిగిన చర్చలో నటులకు కృత్రిమ మేధ సవాల్ విసురుతుందా? అని ప్రశ్నించగా.. ఆమె స్పందించింది.

'ఇలాంటి మాటలు విన్నప్పుడు భవిష్యత్ గురించి భయపడ్డాను. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్ ప్రాధాన్యం పెరగడం, సినిమా నిర్మాణంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం ఎక్కువ కావడం వల్ల నటులకు ప్రాధాన్యం తగ్గిపోతుందని భావించాను. ఆ ఏఐ క్యారెక్టర్లను, నటననూ చూస్తున్నాం. కొత్త ఒక వింతన్నట్టుగా చూస్తున్నారు. అంతే.. ఏఐ క్యారెక్టర్ల హావభావాలు సహజంగా లేవు. వాటి ప్రవర్తనలో సోమరితనం కనిపిస్తున్నది. వాటికి చురుకైన కదలికలు ఉండటం లేదు. ఏఐ వినియోగం సినిమా రంగంలో పెరిగినా.. మానవ కళాకారులను ఏఐ ఆర్టిస్ట్‌లు భర్తీ చేయలేరు. సహజమైన, సృజనాత్మకమైన నటనకే ఎప్పటికీ ఆదరణ ఉంటుంది. ఆ ఏఐ క్యారెక్టర్‌లను చూస్తే భవిష్యత్ పట్ల భరోసా కలుగుతున్నది' అని మారియన్ చెప్పుకొచ్చింది.

ధనుష్ ద్విభాషా చిత్రం



కోలీవుడ్ స్టార్స్ ధనుష్, సూర్యలతో సార్, విశ్వనాథ్ అండ్ సన్స్ వంటి బ్లాక్‌బస్టర్స్‌ని అందించిన సితార ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ.. మళ్లీ ధనుష్ హీరోగా ఓ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్న విషయం తెలిసిందే.ధనుష్ కెరీర్‌లో 56వ సినిమాగా రానున్న ఈ చిత్రానికి విజయ్ బి.కుమార్ దర్శకత్వం వహించనున్నారు. కన్నప్ప, బ్లాస్ట్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ప్రీతి ముకుందన్ కథానాయిక. సాయి అభ్యంకర్ సంగీతం సమకూరుస్తున్నారు. వచ్చే ఏడాది వేసవి కానుకగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటన విడుదల చేశారు.

క్రీడోదయం

షూటింగ్‌లో మరో వెండి

ఆర్చరీలో చికిత, ధీరజ్ జోరు

ఆర్చరీ క్వాలిఫికేషన్ రౌండ్ల లో తెలంగాణ అమ్మాయి తానిపర్తి చికిత, ఏపీ కుర్రాడు బొమ్మదేవర ధీరజ్ అదరగొట్టారు. ప్రపంచ 4వ ర్యాంకర్ ధీరజ్ రికర్వ్ వ్యక్తిగత క్వాలిఫికేషన్‌లో 720 పాయింట్లకు గాను ఏకంగా 698 పాయింట్లు సాధించి కొత్త ఆసియా క్రీడల రికార్డును నెలకొల్పాడు. ధీరజ్ -- కుంకుమ్ మొహోద్ జోడీ రికర్వ్ మిక్స్‌డ్ టీమ్‌లో 1364 పాయింట్లతో రెండో సీడింగ్ దక్కించుకుంది. మహిళల కాంపౌండ్ వ్యక్తిగత క్వాలిఫికేషన్‌లో చికిత 705 పాయింట్లతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. జ్యోతి సురేఖ 13వ స్థానంలో నిలిచి ఎలిమినేషన్ రౌండ్‌కు అర్హత సాధించింది. ఆదివారం నుంచి మెయిన్ రౌండ్ పోటీలు జరుగుతాయి.

తూర్ ఈసారి సిల్వర్‌తో సరి

భారత స్టార్ అథ్లెట్ తజీందర్‌పాల్ సింగ్ తూర్ షాట్‌పుట్ విభాగంలో రజతం సాధించాడు. ఫైనల్లో గుండును 20.64 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. ఆసియాడ్‌లో తూర్‌కు ఇది మూడో పతకం. గత రెండు ఎడిషన్లలో స్వర్ణ పతకాలను గెలుచుకున్న అతను ఈసారి పసిడి అందుకోలేకపోయాడు. ఇక మహిళల 400 మీటర్ల పరుగులో ప్రాచి చౌదరి కాంస్య పతకం గెలిచింది. ఫైనల్ రేసును ప్రాచి 53 నిమిషాల 21 సెకండ్లతో మూడో స్థానంతో ముగించింది.

క్వార్టర్స్‌లో సింధు

బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, ఉన్నతి హుడా, పాటు డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రీసా జాలీ క్వార్టర్స్



చేరారు. ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-9, 21-13తో మియాజకి (జపాన్)ను ఓడించగా, ఉన్నతి 21-19, 21-13తో ఆరో ర్యాంకర్ పుత్రి కుసుమ (ఇండోనేసియా)కు షాకిచ్చింది. డబుల్స్‌లో గాయత్రి ద్వయం 24-22, 21-18తో యుకి ఫుకుషిమా- మత్సుమోటో (జపాన్)ను ఓడించింది. కానీ, పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్‌తో పాటు ఆయుష్ షెట్టి పరాజయాలతో టోర్నీ నుంచి నిష్క్రమించారు. ఇక, టేబుల్ టెన్నిస్ పురుషుల, మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో మనుష్ షా, యశస్విని ఓటమి పాలయ్యారు.

మారథాన్ మొనగాడు

ఆసియాడ్ మారథాన్‌లో భారత్‌కు అనూహ్య పతకం దక్కింది పురుషుల మారథాన్ (42.195 కిలోమీటర్లు) రేసులో భారత ఆర్మీకి చెందిన సావన్ బర్వాల్ సంచలన ప్రదర్శనతో రజతం గెలిచాడు.2 గంటల 11 నిమిషాల 37 సెకన్లలో రేసును పూర్తి చేసిన సావన్, తన పేరిట ఉన్న జాతీయ రికార్డును తానే బద్దలు కొట్టాడు. మారథాన్‌లో భారత్ పతకం నెగ్గడం 44 ఏండ్ల తర్వాత ఇదే తొలిసారి. 1982 న్యూఢిల్లీ ఆసియాడ్‌లో హోసూర్ సీతారామ్ కాంస్యం సాధించాడు. ఆసియాడ్ చరిత్రలో మారథాన్ పతకం సాధించిన భారత నాలుగో అథ్లెట్‌గా సావన్ నిలిచాడు. 1951 లో ఛోటా సింగ్ (స్వర్ణం), సూరత్ సింగ్ (కాంస్యం) పతకాలు సాధించారు.

ఫైనల్లో అనాహత్, అభయ్

స్క్వాష్ పోటీల్లో అనాహత్ సింగ్, అభయ్ సింగ్ ఫైనల్‌కు దూసుకెళ్లి స్వర్ణాలతో పాటు 2028 ఒలింపిక్స్ అర్హతకు అడుగు దూరంలో నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో జోష్న చిన్నప్ప- సెంథిల్ కుమార్ కాంస్యం గెలిచారు. మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో 18 ఏండ్ల అనాహత్ 3-2తో ప్రపంచ 6వ ర్యాంకర్ వతనాబే (జపాన్)ను ఓడించింది. పురుషుల్లో అభయ్ 3-0తో పాకిస్థాన్ ఆటగాడు మహమ్మద్ ఇర్ఫాన్‌ను చిత్తు చేశాడు. మిక్స్‌డ్ సెమీఫైనల్లో జోష్న -- సెంథిల్ జంట 1-2తో మింగ్ హాంగ్ -- లీ కా యీ (హాంకాంగ్) జోడీ చేతిలో ఓడి కాంస్య పతకంతో సంతృప్తి చెందింది. 40 ఏండ్ల చిన్నప్పకు ఆసియాడ్‌చరిత్రలో ఇది ఆరో పతకం.

షూటింగ్‌లో మరో వెండి

షూటింగ్ రేంజ్‌లో భారత్ మళ్లీ మెరిసింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ టీమ్ విభాగంలో తిలోత్తమ సేన్, విదర్స వినోద్, ఆషి చౌక్సీతో కూడిన జట్టు రజత పతకాన్ని సాధించింది. ఫైనల్లో భారత త్రయం మొత్తం 1763 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. చైనా 1773 పాయింట్లతో స్వర్ణం కైవసం చేసుకుంది. వ్యక్తిగత ఫైనల్లో 18 ఏండ్ల తిలోత్తమ 337.3 పాయింట్లతో 4వస్థానంలో నిలిచి కొద్దిలో పతకం కోల్పోయింది.

Edited, Published and Owned by Lakshmi Narayana.B and printed at Dohil Publications. #B 28/07, R.G.K. Apartments, All India Radio Station Lane, Bellary Road, Kurnool - 518003.A.P.And Published from # B 28/07, R.G.K. Apartments. All India Radio Station Line Bellary Road, Kurnool - 518 003. A.P. Editor Lakshmi Narayana. B Reg. No. APTEL/2013/51636. Email.telugudailyudayam.gmail.com, dohilpublications@gmail.com, Web:www.metroudayam.com, Cell: +91-916-000-3999, +91-916-000-4999, +91-916-000-5999.